

KADILIMCHE VAARTHA Telugu daily

కదిలించే వార్త

తెలుగు దినపత్రిక

TV6 NATIONAL NEWS CHANNEL


బ్యూరో చీఫ్ జోడు రమేష్ కుమార్, కడప జిల్లా, అన్నమయ్య జిల్లా అన్నమయ్య జిల్లా : సంపుటి : 251 శనివారం 07 నవంబర్ 2026 పేజీలు 8 వెల : 05

Published From Kadapa : Circulated at | Ananthapuram | Tirupati | Vishakapatnam | Tadepalligudem | Guntur | Kurnool | Nellore | Srikakulam | Rajamahendravaram | Vijayawada | Ongole | Chittore | Khammam | Hyderabad | Mahabubnagar

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు ముమ్మరం

- 11 కంపార్ట్‌మెంట్లలో వేచిచూస్తున్న భక్తులు
- టోకెన్ లేనివారికి సర్వదర్శనానికి 8 గంటల సమయం
- డిసెంబర్ 20 నుంచి వైకుంఠ ద్వార దర్శనానికి టీటీడీ ఏర్పాట్లు

2లో..



విజయవాడలో కృష్ణా నదిపై మరో రైల్వే వంతెన..



- రూ.5,858 కోట్ల ప్రాజెక్టుకు డీపీఆర్ సిద్ధం
- విజయవాడలో తగ్గనున్న రైళ్ల నిరీక్షణ.. కృష్ణా నదిపై కొత్త వంతెన
- బల్లార్ష-గూడూరు ప్రాజెక్టులో ముందడుగు.. విజయవాడలో కొత్త రైల్వే బ్రిడ్జి
- నదిపై 1.30 కిలోమీటర్ల పొడవుతో మూడో వంతెన

2లో..



బురదలో, పొలం గట్లపై సీఎం చంద్రబాబు..

- క్షేత్రస్థాయిలో రైతులకు అండ.. ఫొటోలు ఇవిగో!
- తుపాను ప్రభావిత ప్రాంతాల్లో సీఎం చంద్రబాబు క్షేత్రస్థాయి పర్యటన
- నీట మునిగిన పొలాల్లో నడుస్తూ, పంట నష్టాన్ని స్వయంగా అంచనా
- రాత్రి పగలు సమీక్షలు, టెలికాన్ఫరెన్సులతో యంత్రాంగాన్ని అప్రమత్తం
- తుఫాను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా
- యుద్ధప్రాతిపదికన విద్యుత్ పునరుద్ధరణ, సహాయక చర్యల పర్యవేక్షణ



సచివాలయంలో సమీక్షలు, టెలికాన్ఫరెన్సులకే పరిమితం కాకుండా, ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నేరుగా పొలం గట్లపైకి, వంట బోదెల మీదకు వెళ్లి తుపాను సృష్టించిన బీభత్సాన్ని స్వయంగా పరిశీలించారు. రైతు కష్టం తెలిసిన నాయకుడిగా, అన్నదాతల కన్నీళ్లు తుడిచేందుకు క్షేత్రస్థాయిలో పర్యటించారు. భారీ వర్షాలకు నీట మునిగి కళ్లెదుటే పంట నాశనమవుతుంటే గుండెలు బాదు కుంటున్న కర్షకులకు అండగా నిలిచారు. ధ్వంసమైన రహదారుల్లో, బురద మయమైన పొలాల్లో నడుస్తూ, వారి కష్టా లను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చా రు.తుపాను హెచ్చరికలు జారీ అయిన అక్టోబరు 27వ తేదీ నుంచే ముఖ్యమంత్రి చంద్రబాబు అప్రమత్తమయ్యారు. 'అర్నబ్', 'మురసు' తుపానుల సమయంలో రాత్రిళ్లు కూడా మేల్కొని కలెక్టర్లు, ఉన్నతాధికారులతో టెలికాన్ఫరెన్సులు నిర్వహిం చారు. వాతావరణ పరిస్థితులు, వర్షపాతం, ముంపునకు గురయ్యే ప్రాంతాలు, ప్రజల

- మిగతా2లో...

పంచాయతీ నిధులను పప్పుబెల్లాల్లా వాడేశారు



- గ్రామీణ వ్యవస్థను జగన్ నాశనం చేశారన్న అశోక్ బాబు
- కేంద్రం ఇచ్చిన పంచాయతీ నిధులను జగన్ దారి మళ్లించారని ఆరోపణ
- కూటమి ప్రభుత్వం రాగానే రైతుల బకాయిలు చెల్లించామని వెల్లడి

గత వైసీపీ ప్రభుత్వం గ్రామీణ వ్యవస్థను సర్వనాశనం చేసిందని మాజీ ఎమ్మెల్సీ పర్చూరి అశోక్ బాబు తీవ్రస్థాయిలో విమర్శించారు. కేంద్ర ప్రభుత్వం పంచాయతీల కోసం ఇచ్చిన కోట్ల రూపాయల నిధులను జగన్ దారి మళ్లించి పప్పుబెల్లాల్లా పంచిపెట్టారని ఆరోపించారు. కరోనా కష్టకాలంలో కనీసం బ్లీచింగ్ పౌడర్ చల్లేందుకు కూడా గ్రామాల్లో నిధులు లేకుండా చేసిన పాపం జగన్‌దేనని మండిపడ్డారు.ఇంటింటికీ చెత్త పన్ను వేసి ప్రజలను పీడించారని, పన్ను కట్టనివారికి పింఛన్లు ఆపేస్తామని బెదిరించారని అశోక్ బాబు గుర్తుచేశారు. రూ. 3,000 కోట్ల ఉపాధి హామీ నిధులను వైసీపీ కార్యకర్తలు దోచుకున్నారని ఆరోపించారు. నాసిరకం మద్యం

- మిగతా2లో...

ఒకటి కాదు రెండు కాదు.. 70కి పైగా అవమానాలు భరించా!: విజయసాయిరెడ్డి



- కొత్త రాజకీయ పార్టీ స్థాపిస్తున్న విజయసాయిరెడ్డి
- ఈ నెల 11న పార్టీ ఆవిర్భావం
- పలువురు నేతలు పార్టీలో చేరిక
- రెండు కుటుంబాల పాలనకు ప్రత్యామ్నాయంగా వస్తున్నామన్న మాజీ ఎంపీ
- జగన్ పామ్మనకుండా పాగబెట్టి బయటకు పంపించారని తీవ్ర ఆరోపణ

రాజ్యసభ మాజీ సభ్యుడు విజయసాయిరెడ్డి వైసీపీ అధినేత జగన్ పై మరోసారి తీవ్రస్థాయిలో ఆరోపణలు చేశారు. తాను స్థాపిస్తున్న కొత్త పార్టీలో పలువురు నాయకులు చేరుతున్న సందర్భంగా విజయసాయిరెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వైసీపీ నుంచి తనను జగన్ అవమానించి బయటకు పంపించారని, పొమ్మనకుండా పొగబెట్టారని సంచలన ఆరోపణలు చేశారు.ఈ నెల 11వ తేదీన తన కొత్త పార్టీ ఆవిర్భావం ఉంటుందని స్పష్టం చేశారు. కొత్త పార్టీలో చేరికలను స్వాగతించారు. విశ్వ హిందూ పరిషత్‌లో దశాబ్దాలుగా పనిచేసిన సుమతి రెడ్డి, అనకాపల్లికి చెందిన హిందూ ఎస్సీ, ఎస్టీ కులాల పరిరక్షణ సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు బోని గణేశ్ తమ పార్టీలో చేరడం సంతోషంగా ఉందన్నారు. సుమతి రెడ్డి రాబోయే ఎన్నికల్లో తిరుపతి జిల్లా నుంచి శాసనసభకు పోటీ చేస్తారని, నియోజకవర్గాన్ని త్వరలో ప్రకటిస్తామని తెలిపారు. ఈ చేరికలు తమ పార్టీ సిద్ధాంతానికి నిదర్శనమని, అన్ని కులాలు, మతాలు, వర్గాలకు సమన్యాయం చేయడమే తమ

- మిగతా2లో...

శాంతిపురం కేసులో టీడీపీ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి భారీ ఊరట.. కేసు కొట్టివేసిన కుప్పం కోర్టు



- రైతుల సమస్యలపై 2021లో చేసిన ధర్నాకు సంబంధించిన కేసు
- అమరనాథరెడ్డి సహా 29 మంది టీడీపీ నేతలపై కేసు నమోదు
- చివరకు న్యాయమే గెలిచిందన్న అమరనాథ రెడ్డి

2లో..



విక్రమ్ రెడ్డి వంద మందితో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు యత్నించారు


- స్థానిక ఎన్నికల తీరుపై వైసీపీకి మంత్రి ఆనం చురకలు
- బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ఎన్నికలు నిర్వహిస్తున్నామన్న ఆనం
- తన సహనాన్ని చేతకానితనంగా చూడొద్దని విక్రమ్ రెడ్డికి హెచ్చరిక

2లో..

గోవా నుంచి బెంగాల్ వెళుతూ విశాఖలో ఆగిన హోవర్‌క్రాఫ్ట్‌లు.. చూసేందుకు జనం క్యూ!

- రుషికొండ బీచ్‌లో ఆకస్మికంగా ఆగిన రెండు కోస్ట్ గార్డ్ హోవర్‌క్రాఫ్ట్‌లు
- ప్రతికూల వాతావరణం కారణంగా ఇంధనం కోసం తాత్కాలిక విరామం
- అరుదైన దృశ్యాన్ని చూసేందుకు భారీగా తరలివచ్చిన పర్యాటకులు, స్థానికులు
- పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన ఈ నౌకలు నీరు, ఇసుకపై ప్రయాణిస్తాయి
- గోవా నుంచి పశ్చిమ బెంగాల్ వెళ్తుండగా ఈ ఘటన చోటుచేసుకుంది

2లో..



ఒకటి కాదు రెండు కాదు.. 70కి పైగా అవమానాలు భరించా!: విజయసాయిరెడ్డి

-మొదటిపేజీ తరువాయి

వర్గాలకు సమన్యాయం చేయడమే తమ లక్ష్యమని ఆయన ఉద్ఘాటించారు. “రాష్ట్రాన్ని రెండు కుటుంబాల చేతుల్లో పెట్టకూడదు. రాజ్యాంగబద్ధంగా ఎవరి హక్కులు వారికి దక్కాలి. యువతకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ, అంతర్గత ప్రజాస్వామ్యంతో మా పార్టీ నడుస్తుంది” అని ఆయన వివరించారు.

-జగన్ నన్ను బయటకు గెంటేశారు

వైసీపీ నుంచి బయటకు రావడానికి గల కారణాలను వివరిస్తూ ఆయన తీవ్ర భావోద్వేగానికి గురయ్యారు. “నేను పార్టీని వదిలి వెళ్ళలేదు, నన్ను బయటకు తోసేశారు. పొమ్మనకుండా పొగబెట్టి, అప్పుడప్పుడు అవమానించి, ఒక మనిషిగా భరించలేనటువంటి పరిస్థితులు కల్పించారు. అందుకే ఆ పార్టీని వీడాల్సి వచ్చింది. స్వర్గీయ రాజశేఖర్ రెడ్డి గారు నన్నెప్పుడూ అవమానించలేదు. కానీ జగన్ పాలనలోనే ఇది జరిగింది. చెప్పుడు మాటలు విని నన్ను దూరం పెట్టారు” అని ఆవేదన వ్యక్తం చేశారు. ఒకటి రెండు కాదు, 70కి పైగా అవమానాలను భరించానని, ఆత్మగౌరవాన్ని దెబ్బతీసే పనులు చేస్తే ఎవరైనా ఎలా ఊరుకుంటారని ప్రశ్నించారు. “ప్రతి మనిషికీ ఆత్మగౌరవం ఉంటుంది. నా ఆత్మగౌరవాన్ని దెబ్బతీసినప్పుడు ఇక అక్కడ ఉండలేకపోయాను. కూర్చున్న కొమ్మను నరికేసినప్పుడు ఇంకేం చేయగలం? అందుకే బయటకు వచ్చాను” అని అన్నారు.

-హిందూత్వ ముద్రపై స్పందన

పార్టీలో కాషాయ రంగు ప్రభావం ఎక్కువ అంటున్నారనే విమర్శపై విజయసాయిరెడ్డి స్పందిస్తూ, “మనం భారతమాత బిడ్డలం. మన అమ్మ గురించి మనం గొప్పగా చెప్పుకుంటాం. అలాగని ఇతరులను ద్వేషించం. భారతదేశంలోని ప్రతి క్రిస్టియన్, ముస్లిం వెనుక భారతీయ డీఎన్ఏ ఉంది. ఇది నిరూపితమైన సత్యం. మేము హిందూ ధర్మం గురించి మాట్లాడితే ఇతరులకు వ్యతిరేకం కాదు. అందరికీ సమన్యాయం చేయడమే మా పార్టీ ఉద్దేశం,” అని స్పష్టం చేశారు. అధికారంలో ఉన్నామని విర్రవీగితే ప్రజలు తగిన గుణపాఠం చెబుతారని, స్థానిక సంస్థల ఎన్నికల్లో అధికార పార్టీ ఏకపక్ష వైఖరి ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని ఆయన విమర్శించారు. తాము పెట్టబోయే పార్టీలో ప్రతి ఒక్కరినీ గౌరవంగా చూసుకుంటామని, ప్రజాస్వామ్యబద్ధంగా ముందుకు వెళ్తామని హామీ ఇచ్చారు. రాష్ట్ర భవిష్యత్తును మార్చే మూడో ప్రత్యామ్నాయంగా తమ పార్టీ నిలుస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

శాంతిపురం కేసులో టీడీపీ ఎమ్మెల్యే అమరనాథ రెడ్డికి భారీ ఊరట.. కేసు కొట్టివేసిన కుప్పం కోర్టు

-మొదటిపేజీ తరువాయి

పలమనేరు ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డితో పాటు పలువురు టీడీపీ నేతలకు భారీ ఊరట లభించింది. 2021లో శాంతిపురంలో రైతుల సమస్యలపై నిర్వహించిన ధర్నాకు సంబంధించి నమోదైన కేసును కుప్పం అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు కొట్టివేసింది. ఈ తీర్పుతో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సహా మొత్తం 29 మంది టీడీపీ నాయకులు, కార్యకర్తలు నిర్దోషులుగా బయటపడ్డారు. 2021లో రైతుల సమస్యల పరిష్కారం కోరుతూ టీడీపీ నేతలు చేసిన ఆందోళనపై రాళ్లబుదుగూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఈ కేసుకు సంబంధించి కోర్టులో విచారణ జరిగింది. ఇందులో ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డిని ఏ-1 నిందితుడిగా చేర్చగా, పి. మనోహర్, పి.ఎస్. మునిరత్నం, గౌనివారి శ్రీనివాసులు వంటి మరికొందరు నేతలు కూడా నిందితులుగా ఉన్నారు. ఈ కేసుకు సంబంధించి ఈరోజు తుది విచారణ జరగగా, ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి సహా ఇతర నేతలు కోర్టుకు హాజరయ్యారు. వాదనలు విన్న న్యాయస్థానం, కేసును కొట్టివేస్తూ తీర్పు వెలువరించింది. కోర్టు తీర్పుపై టీడీపీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశాయి. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో రాజకీయ కక్ష సాధింపుతోనే తమపై తప్పుడు కేసులు బనాయించారని, చివరకు న్యాయమే గెలిచిందని ఈ సందర్భంగా ఎమ్మెల్యే అమరనాథ్ రెడ్డి వ్యాఖ్యానించారు.

గోవా నుంచి బెంగాల్ వెళుతూ విశాఖలో ఆగిన హోవర్‌క్రాఫ్ట్‌లు.. చూసేందుకు జనం క్యూ!

-మొదటిపేజీ తరువాయి

విశాఖపట్నం నగరంలోని రుషికొండ బీచ్‌లో అరుదైన, ఆసక్తికరమైన దృశ్యం ఆవిష్కృతమైంది. భారత కోస్ట్ గార్డ్‌కు చెందిన రెండు భారీ హోవర్‌క్రాఫ్ట్‌లు అనూహ్యంగా తీరానికి చేరుకున్నాయి. గోవా నుంచి పశ్చిమ బెంగాల్‌లోని హల్దియాకు విధి నిర్వహణ నిమిత్తం వెళుతున్న ఈ నౌకలు, సముద్రంలో ఏర్పడిన ప్రతికూల వాతావరణం, బలమైన గాలుల కారణంగా ఇంధనం నింపుకోవడానికి ఇక్కడ ఆగాల్సి వచ్చింది. సాధారణంగా సముద్రంలో మాత్రమే కనిపించే నౌకలు.. ఒక్కసారిగా ఇసుక తిన్నెలపైకి దూసుకురావడంతో పర్యాటకులు, స్థానికులు ఆశ్చర్యపోయారు. నీటిపైనా, నేలపైనా సునాయాసంగా కదులుతున్న ఈ హోవర్‌క్రాఫ్ట్‌లను చూసేందుకు పెద్ద సంఖ్యలో జనం గుమిగూడారు. విశాఖ తీరంలో ఇలాంటి దృశ్యం కనిపించడం చాలా అరుదు కావడంతో, పలువురు తమ ఫోన్లలో ఆ దృశ్యాలను బంధించారు. ఈ హోవర్‌క్రాఫ్ట్‌లు పూర్తిగా స్వదేశీ పరిజ్ఞానంతో తయారయ్యాయి. ఇవి 'ఎయిర్ కుషన్' టెక్నాలజీతో పనిచేస్తాయి. దీనివల్ల సాధారణ బోట్లలా కాకుండా నీరు, ఇసుక, భూమి వంటి ఎలాంటి ఉపరితలంపై అయినా సాఫీగా ప్రయాణించగలవు. నీటిలో గంటకు సుమారు 96 కిలోమీటర్ల వేగంతో ప్రయాణించే సామర్థ్యం ఉన్న ఈ నౌకల్లో ఒకేసారి 42 మంది సిబ్బంది ప్రయాణించవచ్చు. తీర ప్రాంత గస్తీ, అక్రమ రవాణాను అడ్డుకోవడం, సముద్రంలో ప్రమాదాల్లో చిక్కుకున్న వారిని రక్షించడం వంటి కీలకమైన విధుల్లో కోస్ట్ గార్డ్ ఈ హోవర్‌క్రాఫ్ట్‌లను ఉపయోగిస్తుంది. ఈ నౌకలు కేవలం ఇంధనం నింపుకోవడానికే తాత్కాలికంగా ఇక్కడ ఆగాయని రుషికొండ మెరైన్ పోలీసు అధికారి కె. అశోక్ కుమార్ తెలిపారు. వాతావరణం అనుకూలించగానే తిరిగి పశ్చిమ బెంగాల్‌కు తమ ప్రయాణాన్ని కొనసాగిస్తాయని ఆయన స్పష్టం చేశారు.

విక్రమ్ రెడ్డి వంద మందితో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు యత్నించారు

-మొదటిపేజీ తరువాయి

స్థానిక సంస్థల ఎన్నికలు, బీసీ రిజర్వేషన్ల అంశంపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి, వైసీపీపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. కూటమి ప్రభుత్వం బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించి ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు నిర్వహిస్తుంటే, వైసీపీ అడ్డంకులు సృష్టిస్తోందని ఆయన ఆరోపించారు. నెల్లూరులో ఆయన మాట్లాడుతూ... ఓసీకి కేటాయించిన మేయర్ స్థానాన్ని బీసీలకు కేటాయించడమే టీడీపీ నిబద్ధతకు నిదర్శనమని స్పష్టం చేశారు. వైసీపీ హయాంలో నామినేషన్ల సమయంలోనే అభ్యర్థులను బెదిరింపులకు గురి చేశారని... ఇప్పుడు సక్రమంగా ఎన్నికలు జరుగుతుంటే ఆటంకాలు కలిగిస్తున్నారని విమర్శించారు. ఆత్మకూరులో 10 వార్డులు వైసీపీ గెలుచుకున్నా తాము అభ్యంతరం చెప్పలేదని గుర్తుచేశారు. అనంతసాగరం పోలింగ్ కేంద్రంలో జరిగిన ఘటనపై ఆయన తీవ్రంగా స్పందించారు. మాజీ ఎమ్మెల్యే విక్రమ్ రెడ్డి వందమంది అనుచరులతో వచ్చి బూత్ క్యాప్చరింగ్‌కు ప్రయత్నించారని, దొంగ ఓట్లు వేయించారని సంచలన ఆరోపణలు చేశారు. దొంగ ఓట్లు వేస్తుంటే చూస్తూ ఊరుకోవాలా? అని ప్రశ్నించారు. ఈ సందర్భంగా విక్రమ్ రెడ్డిని ఉద్దేశించి ఆనం ఘాటు వ్యాఖ్యలు చేశారు. తన రాజకీయ అనుభవాన్ని తక్కువ అంచనా వేయొద్దని, సుప్రీంకోర్టుకు లాగుతాననే బెదిరింపులకు తాను భయపడనని స్పష్టం చేశారు. ప్రస్తుతం సంయమనంతో వ్యవహరిస్తున్నానని, తన సహనాన్ని చేతకానితనంగా భావించవద్దని ఆయన గట్టిగా హెచ్చరించారు.

పంచాయతీ నిధులను పప్పుబెల్లాల్లా వాడేశారు

-మొదటిపేజీ తరువాయి

బ్రాండ్లతో గ్రామీణ ప్రజల జేబులు గుల్ల చేసి వారి ప్రాణాలతో చెలగాటమాడారని అన్నారు. అయితే, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, గత ప్రభుత్వం రైతులకు ఎగ్గొట్టిన రూ. 1,600 కోట్ల ధాన్యం బకాయిలను వారి ఖాతాల్లో జమ చేశామని తెలిపారు. ఇప్పుడు ధాన్యం కొనుగోలు చేసిన 24 గంటల్లోనే డబ్బులు చెల్లిస్తున్నామన్నారు. డివ్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చొరవతో అటవీ ప్రాంతాల్లో రోడ్ల నిర్మాణం చేపట్టామని, మంత్రి నారా లోకేశ్ ఆధ్వర్యంలో పాఠశాలలను బలోపేతం చేస్తున్నామని చెప్పారు. తమ ప్రభుత్వ హయాంలో గ్రామాల్లో అభివృద్ధి పరుగులు పెడుతోందని... రేవటి జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌లో కూడా కూటమి అభ్యర్థుల గెలుపు ఖాయమని అశోక్ బాబు ధీమా వ్యక్తం చేశారు.

బురదలో, పొలం గట్లపై సీఎం చంద్రబాబు..

-మొదటిపేజీ తరువాయి



తరలింపు, సహాయక చర్యల పురోగతిపై ఎప్పటికప్పుడు సమీక్షించారు. రాష్ట్ర యంత్రాంగాన్ని సమన్వయం చేయడమే కాకుండా, కేంద్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరిపి అవసరమైన సహాయం కోసం కృషి చేశారు. ఒకవైపు ఉన్నతాధికారులతో సమీక్షలు, మరోవైపు క్షేత్రస్థాయి పర్యటనలతో విపత్తు నిర్వహణలో తనదైన మార్క్ చూపించారు. ఆయన ముందుచూపు, సత్వర స్పందన వల్ల పెను నష్టాన్ని నివారించడంలో యంత్రాంగం సఫలమైంది.

-క్షేత్రస్థాయిలో పర్యటనలతో వాస్తవాల పరిశీలన

అధికారులు ఇచ్చే నివేదికలతో సరిపెట్టకుండా, వాస్తవ నష్టాన్ని కళ్లారా చూసేందుకు చంద్రబాబు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విస్తృతంగా పర్యటించారు. ఇటీవలి 'అర్నబ్' తుపాను సమయంలో కోనసీమ జిల్లాలోని కాట్రేనికోన నుంచి వశిష్ఠమగోదావరి జిల్లాలోని మొగల్తూరు, నరసాపురం వరకు దెబ్బతిన్న ప్రాంతాలను సందర్శించారు. తాజాగా 'మురను' తుపాను కారణంగా అతలాకుతలమైన బాపట్ల జిల్లాలోని జిల్లెళ్లమూడి, గుంటూరు జిల్లాలోని రేటూరు గ్రామాల్లో పర్యటించారు. నీట మునిగిన వరి పొలాల్లోకి వెళ్లి, పంట బోదెల వద్ద నిలబడి నష్టాన్ని అంచనా వేశారు. బురదలో, పొలం గట్లపై తిరిగి పంటలు దెబ్బతిన్న వైనాన్ని కళ్లారా చూశారు. పర్యటనలో భాగంగా, రైతుల వద్దకే నేరుగా వెళ్లి వారి ఆవేదనను ఓపికగా విన్నారు. ఎన్ని ఎకరాల్లో పంట నష్టపోయారు, ఎంత పెట్టుబడి పెట్టారు, ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం ఆశిస్తున్నారనే వివరాలను వారినే అడిగి తెలుసుకున్నారు. కష్టపడి పండించిన పంట కళ్ల ముందే నీటిపాలైన రైతుల బాధను చూసి చలించిన ఆయన, అధైర్యపడవద్దని, ప్రభుత్వం అండగా ఉండి ఆదుకుంటుందని హామీ ఇచ్చారు. ప్రకృతి వివత్తుల వల్ల రైతులు కుంగిపోకుండా, తిరిగి ధైర్యంగా వ్యవసాయం చేసుకునేలా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అక్కడికక్కడే అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

తిరుమలలో కొనసాగుతున్న భక్తుల రద్దీ.. వైకుంఠ ద్వార దర్శనానికి ఏర్పాట్లు ముమ్మరం

-మొదటిపేజీ తరువాయి

తిరుమల శ్రీవారి దర్శనానికి భక్తుల రద్దీ కొనసాగుతోంది. ఈ ఉదయం నాటికి, వైకుంఠం క్యూ కాంప్లెక్స్‌లోని 11 కంపార్ట్‌మెంట్లు భక్తులతో నిండిపోయాయి. టోకెన్లు లేని భక్తులకు సర్వదర్శనానికి సుమారు 6 నుంచి 8 గంటల సమయం పడుతోందని అధికారులు వెల్లడించారు. శని, ఆదివారాలు సెలవులు కావడంతో రద్దీ మరింత పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. గురువారం ఒక్కరోజే 65,218 మంది భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వీరిలో 20,213 మంది తలనీలాలు సమర్పించారు. శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.64 కోట్లుగా నమోదైంది. ఒరోవైపు, ఈ నెల 20 నుంచి 29వ తేదీ వరకు వది రోజుల పాటు జరగనున్న వైకుంఠ ద్వార దర్శనానికి టీటీడీ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. దీనిపై టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి అధికారులతో ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వీలైనంత ఎక్కువ మంది సామాన్య భక్తులకు దర్శనభాగ్యం కల్పించడమే లక్ష్యంగా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. సమీక్షలో తీసుకున్న నిర్ణయాల ప్రకారం, తొలి మూడు రోజులు (డిసెంబర్ 20-22) ఆన్‌లైన్ ఈ-డిప్ విధానంలో ఎస్ఎస్‌డీ టోకెన్లు కేటాయించనున్నారు. మిగిలిన ఏడు రోజులు (డిసెంబర్ 23-29) పూర్తిగా సర్వదర్శనం భక్తులకు అనుమతిస్తారు. డిసెంబర్ 25వ తేదీన అభిషేక సేవ సమయంలో కూడా సర్వదర్శనం భక్తులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు.

విజయవాడలో కృష్ణా నదిపై మరో రైల్వే వంతెన..

-మొదటిపేజీ తరువాయి

విజయవాడలో రైల్వే ట్రాఫిక్ రద్దీని తగ్గించే దిశగా రైల్వే శాఖ కీలక ముందడుగు వేసింది. నగరంలో కృష్ణా నదిపై కొత్తగా మరో రైల్వే వంతెన నిర్మించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేసింది. బల్లార్ష-భాజీపేట-విజయవాడ-గూడూరు మధ్య నిర్మిస్తున్న నాలుగో రైల్వే లైన్ ప్రాజెక్టులో భాగంగా ఈ వంతెనను నిర్మించనున్నారు. ఈ మేరకు రూ.5,858 కోట్ల అంచనాలతో రూపొందించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ను రైల్వే బోర్డుకు సమర్పించారు. విజయవాడ-గూడూరు మధ్య 293 కిలోమీటర్ల మేర నిర్మించనున్న నాలుగో లైన్ ప్రాజెక్టులో ఈ కొత్త వంతెన అత్యంత కీలకం కానుంది. విజయవాడ జంక్షన్-కృష్ణా కెనాల్ జంక్షన్ స్టేషన్ల మధ్య, నీతానగరం వద్ద ఈ వంతెన నిర్మాణం జరగనుంది. ఇప్పటికే ఇక్కడ కృష్ణా నదిపై రెండు రైల్వే వంతెనలు ఉన్నాయి. ఒకటి డబుల్ లైన్‌తో, మరొకటి సింగిల్ లైన్‌తో సేవలందిస్తున్నాయి. ఇప్పుడు వీటికి పక్కనే నదిపై 1.30 కిలోమీటర్ల పొడవుతో మూడో వంతెనను నిర్మించనున్నారు. ఈ కొత్త వంతెన నిర్మాణం పూర్తయితే రైళ్ల రాకపోకల్లో జాప్యం గణనీయంగా తగ్గనుంది. ముఖ్యంగా తెనాలి, గుంటూరు మార్గాల నుంచి విజయవాడ వచ్చే రైళ్లు కృష్ణా కెనాల్ స్టేషన్ వద్ద సిగ్నల్ కోసం నిరీక్షించాల్సిన అవసరం ఉండదు. అదేవిధంగా, ఉత్తరాది రాష్ట్రాల నుంచి విజయవాడ మీదుగా తమిళనాడు వైపు వెళ్లే గూడ్స్ రైళ్లు కూడా ఎలాంటి ఆటంకాలు లేకుండా వేగంగా ప్రయాణించేందుకు వీలు కలుగుతుంది. ప్రస్తుతం ఈ ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్ రైల్వే బోర్డు ఆమోదం కోసం వేచి చూస్తోంది.

వైసీపీ ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి అరెస్ట్

-బ్యాలెట్ బాక్సుల తరలింపును అడ్డుకున్న వైసీపీ శ్రేణులు
-నల్లపాడులో రోడ్డుపై బైఠాయించి ఆందోళన
-ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారని లేళ్ల అప్పిరెడ్డిపై కేసు నమోదు



గుంటూరులో రాజకీయ వాతావరణం వేడెక్కింది. వైసీపీకి చెందిన ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డిని పోలీసులు అరెస్ట్ చేశారు. గుంటూరు సమీపంలోని నల్లపాడు వద్ద రోడ్డుపై ధర్నా చేసి, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించారన్న ఆరోపణలపై నిన్న అర్ధరాత్రి దాటిన తర్వాత ఆయన్ను అదుపులోకి తీసుకున్నారు. స్థానిక సంస్థల ఎన్నికల పోలింగ్ అనంతరం వెంగళాయపాలెం నుంచి బ్యాలెట్ బాక్సులను తరలిస్తుండగా ఈ వివాదం మొదలైంది. బ్యాలెట్ బాక్సులను మార్చేందుకు అధికారులు ప్రయత్నిస్తున్నారని ఆరోపిస్తూ వైసీపీ శ్రేణులు నల్లపాడు వద్ద వాహనాన్ని అడ్డుకున్నారు. ఈ క్రమంలోనే ఎమ్మెల్సీ అప్పిరెడ్డి నేతృత్వంలో పార్టీ కార్యకర్తలు రోడ్డుపై బైఠాయించి నిరసనకు దిగారు. ఈ ఆందోళన కారణంగా గుంటూరు-నల్లపాడు మార్గంలో భారీగా ట్రాఫిక్ స్తంభించిపోయింది. దీంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని, ఆందోళనకారులను చెదరగొట్టారు. అనంతరం, ప్రభుత్వ విధులకు ఆటంకం కలిగించడం, అనుమతి లేకుండా రహదారిపై ఆందోళన చేపట్టడం వంటి అభియోగాలపై పోలీసులు కేసు నమోదు చేశారు. అర్ధరాత్రి దాటిన తర్వాత అప్పిరెడ్డిని అరెస్ట్ చేసి, నల్లపాడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. రాత్రంతా ఆయనను స్టేషన్‌లోనే ఉంచిన పోలీసులు, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేశారు.

ఏపీ పరిషత్ ఎన్నికలు: 7 కేంద్రాల్లో కొనసాగుతున్న రీపోలింగ్.. రేపే కౌంటింగ్

-నిన్నటి పోలింగ్‌లో రిగ్గింగ్, అక్రమాల ఫిర్యాదులతో ఈసీ నిర్ణయం
-తుపాను కారణంగా వాయిదా పడిన పోలింగ్ కూడా నేడే
-రేపు తేలనున్న అభ్యర్థుల భవితవ్యం



ఆంధ్రప్రదేశ్‌లో నిన్న జరిగిన జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో రిగ్గింగ్, బూత్ కబ్జా వంటి అక్రమాలు జరిగాయన్న ఫిర్యాదుల నేపథ్యంలో రాష్ట్ర ఎన్నికల సంఘం (రాజుజ) రీపోలింగ్‌కు ఆదేశించింది. మొత్తం 6 జిల్లాల పరిధిలోని 7 పోలింగ్ కేంద్రాల్లో ఈరోజు ఉదయం 7 గంటలకు రీపోలింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. సాయంత్రం 5 గంటల వరకు ఈ పోలింగ్ కొనసాగనుంది. అనంతపురం, శ్రీకాకుళం, కర్నూలు, మార్కాపురం, పల్నాడు జిల్లాల్లోని నిర్దేశిత కేంద్రాల్లో అధికారులు తిరిగి పోలింగ్ నిర్వహిస్తున్నారు. మరోవైపు, తుపాను కారణంగా నిన్న వాయిదా పడిన ఏలూరు, తూర్పు గోదావరి జిల్లాల్లోని కొన్ని మండలాల్లో కూడా నేడే పోలింగ్ జరుగుతోంది. నిన్న జరిగిన పోలింగ్ సందర్భంగా పలుచోట్ల అధికార, ప్రతిపక్ష పార్టీల కార్యకర్తల మధ్య స్వల్ప ఘర్షణలు, ఉద్రిక్తతలు చోటుచేసుకున్నాయి. సాయంత్రం 5 గంటలకు పోలింగ్ ముగిసిన తర్వాత బ్యాలెట్ బాక్సులను స్ట్రాంగ్ రూమ్‌లకు తరలిస్తారు. ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం, పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ రేపు (నవంబర్ 7) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. మరోవైపు, అధికార కూటమి ప్రభుత్వం పెద్ద ఎత్తున రిగ్గింగ్‌కు పాల్పడిందని వైసీపీ అధినేత జగన్ తీవ్ర ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో జరిగింది ఎన్నికలు కావని, సెలక్షన్లు అని ఆయన వ్యాఖ్యానించారు.

చింతల జూట్యూరులో 'ప్లైడే – డ్రైడే' కార్యక్రమము

-ఇంటింటా ఫీవర్ సర్వే మరియు వ్యాధుల నివారణ అవగాహన!

-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య

వేముల కదిలించే వార్త నవంబర్ 6

వేముల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని చింతల జూటూరు గ్రామంలో సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య ఆధ్వర్యంలో 'ప్లైడే – డ్రైడే' కార్యక్రమాన్ని శుక్రవారం నాడు నిర్వహించారు. సీజనల్ వ్యాధుల బారిన పడకుండా ప్రజలను చైతన్య పరచడమే లక్ష్యంగా ఆరోగ్య సిబ్బంది పలు నివారణ చర్యలు చేపట్టారు.

-సబ్ యూనిట్ అధికారి సిద్దయ్య కీలక సూచనలు:

-దోమలు పుట్టకుండా నివారణ చర్యలు:

ప్రతి శుక్రవారం ఇళ్లలో 'డ్రై డే' పాటించి కుండలు, కూలర్లు, డ్రమ్ములు, వాటర్ ట్యాంక్ లు , తొట్లలో ఉన్న పాత నీటిని పారబోసి శుభ్రంగా ఆరబెట్టాలి.ఇళ్ల చుట్టూ నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలి. నిల్వ నీటిలోనే మలేరియా, డెంగ్యూ వ్యాప్తి చేసే దోమల గుడ్లు, లార్వా ఉత్పత్తి అవుతాయి.

-దోమ కాటుకు గురికాకుండా జాగ్రత్తలు:

రాత్రి వేళల్లో తప్పనిసరిగా దోమతెరలు ఉపయోగించాలి.శరీరం నిండుగా ఉండే దుస్తులు ధరించడం ద్వారా దోమ కాటు నుండి రక్షణ పొందవచ్చు.కిటికీలకు దోమలు రాకుండా మెష్‌లను



అమర్చుకోవడం శ్రేయస్కరం.

-ఉచిత వైద్య సేవలు:

ఎవరికైనా జ్వరం, ఒళ్లు నొప్పులు, తలనొప్పి వంటి లక్షణాలు ఉంటే స్వయం వైద్యం (మెడికల్ షాపుల్లో ఇష్టానుసారంగా మందులు వాడటం) చేసుకోకూడదు.వెంటనే సమీపంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి ఉచిత వైద్య పరీక్షలు చేయించుకోవాలని కోరారు.

-కార్యక్రమ ముఖ్య అంశాలు:

-ఇంటింటా ఫీవర్ & లార్వా సర్వే:



ఆరోగ్య సిబ్బంది గ్రామంలోని ప్రతి ఇంటికీ తిరుగుతూ ఫీవర్ సర్వే నిర్వహించారు. అలాగే నీటి నిల్వ ఉన్న ప్రాంతాల్లో లార్వాను గుర్తించి, వాటి నివారణకు 'అబేట్' మందును పిచికారీ చేశారు.విద్యార్థులకు అవగాహన: స్థానిక పాఠశాల విద్యార్థులకు దోమ కాటు వల్ల వచ్చే వ్యాధులు, వాటి లక్షణాలు మరియు వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక అవగాహన కల్పి ంచారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ హెల్త్ ఎడ్యుకేషన్ అధికారి ఉషారాణి, సూపర్వైజర్ రమేష్, ఆరోగ్య కార్యకర్తలు శ్రీనివాసులు, జ్యోతి, ఆశా కార్యకర్త రాధమ్మ, ఉపాధ్యాయురాలు అలివేలమ్మ మరియు పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.


ఘనంగా గాయత్రి రామ్ నాయక్ నిశ్చితార్థం

నూతన జంటకు శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ ఇన్‌చార్జ్

మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,

పులివెందుల రూరల్ హైదరాబాద్, కదిలించే వార్త 6 నవంబర్ 2026 :

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె గాయత్రి – రామ్ నాయక్ ల నిశ్చితార్థ వేడుక హైదరాబాద్ జూబ్లీహిల్స్ లోని జూబ్లీ కన్వెన్షన్ లో ఘనంగా జరిగింది. శుక్రవారం,ఉదయం 9:45 గంటలకు జరిగిన ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, ప్రజా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరై నూతన జంటను ఆశీర్వదించారు.ఈ వేడుకలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి,యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్ష వర్ధన్ రెడ్డి, ఆలగడ్డ సూరి తదితరులు పాల్గొని నూతన జంటకు శుభాకాంక్షలు తెలియజేశారు.నూతన జంట వైవాహిక జీవితం సుఖ సంతోషాలతో సాగాలని ఆకాంక్షించారు. వేడుకకు విచ్చేసిన అతిథులందరికీ ఎమ్మెల్యే రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలియజేశారు.



సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్నేహిత అమృత హస్తం

-స్నేహిత అమృత నూతన భవన నిర్మాణానికి రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రి వితరణ

-సేవా కార్యక్రమాలకు దాతల సహకారం అభినందనీయం

-- సేవాసమితి అధ్యక్షులు రాజు

పులివెందుల, కదిలించే వార్త నవంబర్ 6:

సామాజిక సేవే లక్ష్యంగా ముందుకు సాగుతున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణానికి దాతలు తమ వంతు సహాయ సహకారాలు అందించడం అభినందనీయమని సేవాసమితి అధ్యక్షులు రాజు పేర్కొన్నారు. లింగాల మండలం పార్నపల్లి గ్రామానికి చెందిన మోదుపల్లి వెంకటప్రసాద్ (మణికంఠ ఫర్టిలైజర్స్) సేవాభావంతో ముందుకు వచ్చి, సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని సేవాసమితి నూతన భవన నిర్మాణానికి వితరణగా అందజేశారు. పులివెందుల పట్టణంలోని జగనన్న కాలనీకి వెళ్లే 100 అడుగుల రహదారి మార్గంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఆధ్వర్యంలో నూతన భవన నిర్మాణ పనులు కొనసాగుతున్నాయి. ఈ భవనంలోని గ్రౌండ్ ఫ్లోర్‌కు అవసరమైన పెయింటింగ్ పనుల నిమిత్తం సుమారు రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రిని శుక్రవారం నూతన భవనం వద్ద వెంకటప్రసాద్ స్వయంగా అందజేశారు. ఈ సామాగ్రిని సేవాసమితి అధ్యక్షులు రాజుకు అందించారు. ఈ సందర్భంగా సేవాసమితి అధ్యక్షులు రాజు మాట్లాడుతూ.. సమాజంలో అవసరమైన వారికి సేవలు అందించాలనే సం కల్పంతో 2010లో ప్రారంభమైన స్నేహిత అమృత హస్తం సేవాసమితి అనేక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తోందన్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంత విద్యార్థులకు ఉచిత విద్యా బోధన, నేత్రదాన అవగాహన, నేత్రసేకరణ కేంద్రం ద్వారా సేవలు, యువతకు నైపుణ్య శిక్షణ వంటి కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు నూతన భవన నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. ఈ భవనం పూర్తయితే సేవాసమితి కార్యాలయంతో పాటు ఉచిత విద్యా కార్యక్రమాలు, నేత్రసేకరణ కేంద్రం, యువతకు ఉపాధి అవకాశాలు కల్పించే శిక్షణ కార్యక్రమాలు నిర్వహించేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందని వివరించారు. ఇలాంటి ప్రజోపయోగ భవన నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి తమ వంతు సహకారం అందించడం ఎంతో స్ఫూర్తిదాయకమని



అన్నారు. మోదుపల్లి వెంకటప్రసాద్ అందించిన రూ.68 వేల విలువైన పెయింటింగ్ సామాగ్రి భవన నిర్మాణంలో మరో ముఖ్యమైన పనిని పూర్తి చేసేందుకు దోహదపడుతుందని, ఆయనకు సేవాసమితి తరఫున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. సమాజానికి ఉపయోగపడే సేవా కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ తమకు చేతనైన సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో స్నేహిత అమృత హస్తం సేవాసమితి ఉచిత విద్య ఉపాధ్యాయ బృందం సభ్యులు, డాక్టర్ ఓబుల్ రెడ్డి, శివరాం రెడ్డి,సేవాసమితి సభ్యులు సురేష్, రాజా కళా నిలయం డాన్స్ మాస్టర్ రాజా, బండారు రాజు, మాల్యాద్రి,తదితరులు పాల్గొన్నారు.

జిల్లావ్యాప్తంగా ఈ నెల 7 న 8 కేంద్రాల్లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపునకు పకడ్బందీ ఏర్పాట్లు

-మధ్యాహ్న భోజన సమయానికి ఎంపీటీసీ ఫలితాలు.. సాయంత్రం 6--7 గంటలలోపు జెడ్పీటీసీ ఫలితాలు వెల్లడించేలా ప్రణాళిక

జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్

తిరుపతి కదిలించే వార్త 6 నవంబర్

తిరువతి జిల్లా వ్యాప్తంగా నిర్వహించిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు సంబంధించి జిల్లాలోని 8 కేంద్రాల్లో పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డా. ఎస్. వెంకటేశ్వర్ తెలిపారు.శుక్రవారం స్థానిక శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో ఏర్పాటు చేసిన ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల స్ట్రాంగ్ రూములు, కౌంటింగ్ కేంద్రాలను జిల్లా ఎస్పీ ఎల్. సుబ్బరాయుడు, తిరుపతి ఆర్డీఓ రామ్మోహన్‌తో కలిసి జిల్లా కలెక్టర్ పరిశీలించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లావ్యాప్తంగా ఈ నెల 7న మొత్తం 8 కౌంటింగ్ కేంద్రాల్లో ఓట్ల లెక్కింపు నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ఒక్కో కౌంటింగ్ కేంద్రంలో పరిసర ప్రాంతాలకు చెందిన నాలుగైదు మండలాల ఓట్ల లెక్కింపు జరిగేలా ప్రణాళిక రూపొందించామని పేర్కొన్నారు. ఒకే బ్యాలెట్ బాక్స్‌లో ఎంపీటీసీ, జెడ్పీటీసీ బ్యాలెట్ పత్రాలు వేయడం వల్ల తొలుత వాటిని వేరు చేసి, అనంతరం జెడ్పీటీసీ బ్యాలెట్ పత్రాలను సంబంధిత సెగ్మెంట్ల వారీగా కలిపి, ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఓట్ల లెక్కింపు ప్రక్రియను సమాంతరంగా నిర్వహించేలా చర్యలు చేపట్టినట్లు వివరించారు. ప్రతి కౌంటింగ్ హాల్‌లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామని, కౌంటింగ్ ఏజెంట్ల కోసం ప్రత్యేక బారికేడింగ్ వ్యవస్థను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అనుమతి పొందిన కౌంటింగ్ ఏజెంట్లను మాత్రమే కేంద్రాల్లోకి అనుమతిస్తామని, పోటీలో ఉన్న అభ్యర్థి లేదా వారి ఏజెంట్‌లో ఒకరికి మాత్రమే ప్రధాన రిటర్నింగ్ అధికారి (ఆర్ఓ) టేబుల్ వద్దకు వెళ్లేందుకు అనుమతి ఉంటుందని స్పష్టం చేశారు. తిరువతిలోని శ్రీ గోవిందరాజస్వామి ఆర్ట్స్ కళాశాలలో తిరువతి, చంద్రగిరి నియోజకవర్గాలతో పాటు నగరి నియోజకవర్గ పరిధిలోని పుత్తూరు, వడమాలపేట మండలాలకు సంబంధించిన మొత్తం 8 మండలాల ఓట్ల లెక్కింపునకు ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ వివరించారు. ఓట్ల లెక్కింపు ప్రక్రియను వేగవంతంగా, పారదర్శకంగా నిర్వహించి మధ్యాహ్న భోజన సమయానికి ఎంపీటీసీ ఫలితాలు, సాయంత్రం





6 నుంచి 7 గంటలలోపు జెడ్పీటీసీ ఫలితాలు వెల్లడించేలా ప్రణాళిక రూపొందించామని తెలిపారు. మీడియా ప్రతినిధులకు కౌంటింగ్ కేంద్రాల వెలుపల ప్రత్యేక ఏర్పాట్లు చేశామని, ఎప్పటికప్పుడు ఎన్నికల ఫలితాల సమాచారాన్ని అందించేందుకు ప్రత్యేక స్క్రీన్, సమాచార షీట్లను అందుబాటులో ఉంచుతామని జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.జిల్లా ఎస్పీ మాట్లాడుతూ . జిల్లావ్యాప్తంగా నిర్వహించనున్న ఎంపీటీసీ, జెడ్పీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియ ప్రశాంతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు పటిష్టమైన పోలీసు భద్రతా ఏర్పాట్లు చేపట్టామని తెలిపారు. అన్ని కౌంటింగ్ కేంద్రాల వద్ద తగినంత మంది పోలీసు సిబ్బందిని నియమించామని, కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో నిరంతర నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కౌంటింగ్ కేంద్రాల్లోకి అనుమతి కలిగిన కౌంటింగ్ ఏజెంట్లు, ఎన్నికల సిబ్బంది, అధికారులను మాత్రమే అనుమతిస్తామని తెలిపారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద బారికేడ్లు ఏర్పాటు చేసి, రాకపోకలను క్రమబద్ధీకరించడంతో పాటు ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక చర్యలు చేపట్టామని వివరించారు. ఎన్నికల ఫలితాల అనంతరం ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకున్నామని, ప్రజలు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పోలీసులకు సహకరించి శాంతిభద్రతల పరిరక్షణకు తోడ్పడాలని జిల్లా ఎస్పీ కోరారు.ఈ కార్యక్రమంలో ఏ ఎస్ పి రవి మనోహరాచారి, తిరుపతి అర్బన్ తహశీల్దార్ జనార్దన్, ఎన్నికల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

కమల్ అమృత్ వాణి-308



జన్మవర్ణకులాధారైః న భవేత్ మాననిర్ణయః।
గుణకర్మవిశేషేణ మానవో మానమర్హతి॥

తాత్పర్యం: ఒక మనిషి విలువను అతని జన్మ, వర్గం, కుటుంబ నేపథ్యం ఆధారంగా నిర్ణయించకూడదు.ప్రతి వ్యక్తికీ తన ప్రతిభను నిరూపించుకునే సమాన అవకాశం ఉండాలి.కులం, మతం, భాష, ప్రాంతం పేరుతో వివక్ష చూపడం మానవత్వానికి విరుద్ధం.వ్యక్తి ప్రవర్తన, కృషి, నైపుణ్యం, సమాజానికి చేసే మేలు అతని గౌరవానికి ప్రమాణాలు కావాలి. ఎవరినీ తక్కువగా చూడకుండా మాట్లాడటం మన నైతిక బాధ్యత. అవకాశాలను కొందరికే పరిమితం చేయడం సమాజ అభివృద్ధికి అడ్డంకి. ప్రతిభకు ప్రోత్సాహం లభించినప్పుడే ప్రతి వ్యక్తిలోని సామర్థ్యం వెలుగులోకి వస్తుంది. వైవిధ్యాన్ని గౌరవిస్తూ వివక్షను నిరాకరించే సమాజమే నిజమైన నాగరిక సమాజం. మనిషిని మనిషిగా గౌరవించడం అన్నింటికంటే గొప్ప మానవీయ విలువ.

✍కమలేకర్ నాగేశ్వర్ రావు 'కమల్'

అమ్మ చౌడమాంబ కరుణించి కాపాడువమ్మ

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 6



పులివెందుల పట్టణంలోని బ్రాహ్మణపల్లి రోడ్డు చౌడమ్మ వీధిలో కొలువైన శ్రీ రామలింగ చౌడేశ్వరి దేవస్థానంలో అమ్మవారికి భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహించారు.శుక్రవారము పురస్కరించుకుని ఉదయస్తమాన ఆలయ ప్రధాన అర్చకులు ప్రవీణ్ స్వామి ఆధ్వర్యంలో అమ్మవారికి సుప్రభాత సేవ విశేష పంచామృతాభిషేకం,కుంకుమార్చన ,మహా మంగళహారతి తదితర పూజా కైంకర్యాలు అనంతరం విశేష అలంకారంలో చౌడేశ్వరి అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు, అమ్మవారిని దర్శించిన వారికి సకల సరఘోష తొలగి జన,ధన ఆకర్షణ శక్తి పెరుగుతుంది అని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శించుకున్నారు.ఆలయున ఉదయం 10.30 నిమిషములకు రాహుకాల పూజలు నిర్వహించారు. ఈ సందర్భముగా ఆలయ నిర్వాహకులు రాజేంద్రప్రసాద్ ,అర్చకులు ప్రవీణ్ స్వామి మాట్లాడుతూ కష్టాలలో ఉన్నవుడు శుక్రవారము లేదా పౌర్ణమి అమావాస్య రోజున 108 ప్రదక్షిణములు చేసి అమ్మని వేడుకుంటే కష్టాలు తొలగిపోతాయని భక్తుల నమ్మకము,.ఆలయ ప్రాంగణం మొత్తము అమ్మవారి నామస్మరణతో మార్మోగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ నిర్వహకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

నియోజకవర్గ స్థాయి 'స్టూడెంట్ అసెంబ్లీ' పోటీల్లో విజేతగా హిమశ్రీ

-అమరావతి మాక్ అసెంబ్లీ శిక్షణకు ఎంపిక



పులివెందుల అర్బన్ కదిలించే వార్త నవంబర్ 26:

రాజ్యాంగ దినోత్సవాన్ని పురస్కరించుకుని అహోబిలాపురం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన నియోజకవర్గ స్థాయి 'స్టూడెంట్ అసెంబ్లీ' పోటీల్లో పులివెందుల బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని ఎస్.హిమశ్రీ ప్రథమ స్థానం కైవసం చేసుకుంది.ఈ పోటీల్లో ఆమె మొత్తం 120 మార్కులు సాధించి విజేతగా నిలిచింది. గత ఏడాది నిర్వహించిన జాతీయ ఉపకార వేతనాల (ఎన్ఎమ్ఎమ్ఎస్) పరీక్షలో కూడా హిమశ్రీ జిల్లా స్థాయిలో ప్రథమ స్థానం సాధించడం విశేషం.?ఈ పోటీల్లో అహోబిలాపురం ఉన్నత పాఠశాల విద్యార్థి ఆర్.అఖిల్ ద్వితీయ స్థానంలో,అంకాలమ్మగూడూరు పాఠశాల విద్యార్థిని ఏ.యస్మిత తృతీయ స్థానంలో నిలిచినట్లు కార్యక్రమ నిర్వాహకులు రవిచంద్రారెడ్డి,సెల్వరాజ్ తెలిపారు.ఎంపికైన విద్యార్థులు త్వరలో జిల్లా స్థాయిలో నిర్వహించే ప్రత్యేక శిక్షణ తరగతులకు హాజరవుతారని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షణ అనంతరం వీరిలో ప్రతిభ కనబరిచిన ఒక విద్యార్థి అమరావతిలో జరిగే రాష్ట్ర స్థాయి మాక్ అసెంబ్లీలో పులివెందుల నియోజకవర్గ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తారని వివరించారు.విద్యార్థుల ప్రతిభ పట్ల సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు.

శ్రీ మహా విష్ణువు ధన త్రయోదశి పూజలు గోపీనాథ్ రెడ్డి

తిరుపతి కదిలించే వార్త 6 నవంబర్



తిరువతిలో ధనత్రయోదశి సందర్భంగా రాములవారి దక్షిణమాడ వీధిలోని చిగోరాఆధ్యాత్మిక సేవా కేంద్రం వద్ద శ్రీ మహావిష్ణు అవతారమైన ధన్వంతరి స్వామి వారి చిత్రపటానికిపుష్పాలకారం గావించి కర్పూరనీరాజనలు అర్పించి. దేశ . రాష్ట్ర. గ్రామ ప్రజలందరూ సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో కలకాలం జీవించాలని ఐశ్వర్య కారకమైన ఆరోగ్యప్రద మైన జీవితాన్ని ప్రసాదించాలని ధన్వంతరి మహాస్వామిని ప్రార్థిస్తూ వారికి ఘనంగా పుష్పాంజలి ఘటించడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆధ్యాత్మిక సేవా కేంద్రం వ్యవస్థాపకులు మరియు బ్రాహ్మణ సాధికార సమితి రాష్ట్ర సభ్యులు చిత్రపు హనుమంతరావు రాయలసీమ రంగస్థల కళాకారుల సంఘం వ్యవస్థాపక కార్యదర్శి కే. ఎన్ రాజా. చైర్మన్ గుండాల గోపీనాథ్ రెడ్డి . సభ్యులు తులసీరామ్ నాయుడు,తొండమనాటి సుబ్రహ్మణ్య రెడ్డి. ఈశ్వర్ ప్రసాద్ తదితరులు పాల్గొని సకల ఆరోగ్య ప్రదాత అయిన ధన్వంతరి మహాస్వామికి ఘనంగా పుష్పాంజలి ఘటించడం జరిగింది

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె నిశ్చితార్థ వేడుక ఘనంగా

-గాయత్రి రామ్ నాయక్‌లకు శుభాకాంక్షలు తెలిపిన పులివెందుల కాంగ్రెస్ నేతలు మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, హర్షవర్ధన్ రెడ్డి

వేంపల్లె నవంబర్ 6 (కదిలించే వార్త):



వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కుమార్తె గాయత్రి, రామ్ నాయక్‌ల నిశ్చితార్థ వేడుక శుక్రవారం హైదరాబాద్‌లోని జూబ్లీహిల్స్ జూబ్లీ కన్వెన్షన్‌లో వైభవంగా జరిగింది. ఉదయం 9.45 గంటలకు నిర్వహించిన ఈ వేడుకకు కుటుంబ సభ్యులు, బంధువులు, స్నేహితులు, పలువురు ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో పులివెందుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి మూలంరెడ్డి ధ్రువకుమార్ రెడ్డి, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి హర్షవర్ధన్ రెడ్డి, ఆలగడ్డ సూరి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన జంట గాయత్రి, రామ్ నాయక్‌లకు శుభాకాంక్షలు తెలియజేసి ఆశీర్వదించారు.వారి భవిష్యత్ వైవాహిక జీవితం సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. వేడుకకు విచ్చేసి నూతన జంటను ఆశీర్వదించిన అతిథులందరికీ ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

భక్తిశ్రద్ధలతో సామూహిక లక్ష్మీ కుబేర పూజలు

-వాసవి మాతకు 108 రకాల పిండివంటల నైవేద్యం.. ధన త్రయోదశి వేడుకల్లో భక్తుల సందడి



వేంపల్లె నవంబర్ 6(కదిలించే వార్త):

స్థానిక శ్రీ వాసవి కన్యకావరమేశ్వరి దేవస్థానంలో ధన త్రయోదశి వేడుకలను శుక్రవారం భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు ఇంద్రకంటి ప్రసాద్ శర్మ సిద్ధాంతి నేతృత్వంలో వాసవి మాతకు పంచామృతాభిషేకం, ప్రత్యేక అలంకరణ, నివేదన, మహామంగళహారతి, మంత్రపుష్పం తదితర పూజా కార్యక్రమాలు నిర్వహించారు.ధన త్రయోదశి పర్వదినాన్ని పురస్కరించుకొని వేదమంత్రోచ్చారణల నడుమ ధన్వంతరి పూజ నిర్వహించారు. వాసవి మాత ఉత్సవ విగ్రహాన్ని వివిధ రకాల పిండివంటలతో తయారు చేసిన లడ్డూ మాల, కిరీటం, చీరతో అత్యంత సుందరంగా అలంకరించారు.ఆర్యవైశ్య మహిళా మండలి ఆధ్వర్యంలో మహిళలు 108 రకాల పిండివంటలను అమ్మవారికి నైవేద్యంగా సమర్పించడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అనంతరం అర్చకుల ఆధ్వర్యంలో మహిళలు సామూహికంగా లక్ష్మీ కుబేర పూజలు నిర్వహించి, అమ్మవారికి మహామంగళహారతి సమర్పించారు. కార్యక్రమానికి హాజరైన భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు తోటంశెట్టి చంద్రశేఖర్, మహిళా మండలి అధ్యక్షురాలు బచ్చు భాగ్యేశ్వరమ్మ, ఆర్యవైశ్య యువజన సంఘం ప్రతినిధి రాయవరం సుబ్బు, ఆలయ నిర్వాహకులు మిట్టా ప్రవీణ్‌కుమార్, మహిళా మండలి సభ్యులు నిర్మల, మాధవి, మృధుల, సునీత, వరలక్ష్మి, హేమలత, అనురాధ, సత్యవతి, విజయలక్ష్మి, లక్ష్మీదేవి, భాగ్యలక్ష్మి, లలిత, సుధారాణితో పాటు ఆర్యవైశ్య సంఘం, యువజన సంఘం, అవోపా, మహిళా మండలి, ఇతర అనుబంధ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

భక్తుల సేవ, విద్య, వైద్య రంగాల అభివృద్ధికి ప్రాధాన్యత

-టీటీడీ సాధికారిక మండలి చైర్మన్ శ్రీ ముద్దాడ రవిచంద్ర



తిరుమల కదిలించే వార్త 6 నవంబర్



తిరుమలలో శ్రీవారి ఆలయంలో టీటీడీ సాధికారిక మండలి చైర్మన్‌గా టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శుక్రవారం ప్రమాణస్వీకారం చేశారు. తిరుమల శ్రీవారి ఆలయంలోని బంగారు వాకిలి వద్ద జరిగిన కార్యక్రమంలో టీటీడీ అదనపు ఈవో సి.హెచ్. వెంకయ్య చౌదరి ఆయనతో ప్రమాణం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు చైర్మన్‌కు వేదాశీర్వచనం అందించి శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు.ఈ సందర్భంగా ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ఆలయం ముందు మీడియాతో మాట్లాడుతూ, దేవుని సేవ చేసేందుకు ఇంతటి గొప్ప అవకాశం కల్పించిన ప్రభుత్వానికి, గౌరవ ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపారు.ప్రస్తుతం టీటీడీ చేపడుతున్న సేవా కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా, మెరుగైన రీతిలో కొనసాగించడమే తమ ప్రధాన లక్ష్యమని తెలిపారు. శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులు తమ మనసును పూర్తిగా స్వామివారిపై లగ్నం చేసేలా అవసరమైన అన్ని ఏర్పాట్లను టీటీడీ కల్పించాల్సిన బాధ్యత ఉందన్నారు. భక్తులకు అన్ని విధాలా మెరుగైన సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు.తిరుమల శ్రీవారి ఆలయంతో పాటు టీటీడీ నిర్వహిస్తున్న ఇతర 64 ఆలయాల్లోనూ భక్తులకు మెరుగైన సేవలు అందించేందుకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు.టీటీడీ నిర్వహిస్తున్న విద్యాసంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా నాణ్యమైన విద్యను అందించడంతో పాటు, వారిని సమాజానికి ఉపయోగపడే ఉత్తమ పౌరులుగా, సేవాభావం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామని పేర్కొన్నారు. విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అవసరమైన అన్ని సదుపాయాలు కల్పించడంపై దృష్టి సారిస్తామని తెలిపారు.అదేవిధంగా టీటీడీ ఆధ్వర్యంలోని వైద్యశాలలకు వచ్చే రోగులకు ఆధునిక వైద్య సదుపాయాలతో మెరుగైన వైద్య సేవలు అందించేందుకు కృషి చేస్తామని చెప్పారు. భక్తులకు సౌకర్యాలు, ఆధ్యాత్మిక సేవలతో పాటు విద్య, వైద్య రంగాల్లోనూ మరింత విస్తృతంగా సేవలందించడమే తమ సంకల్పమని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో జేఈవో ఆరోగ్యండవిద్య శ్రీ ప్రభల గోపీనాథ్, సీవీఎస్వో మురళీకృష్ణ, శ్రీవారి ఆలయ డిప్యూటీ ఈవో భాస్కర్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

క్రాకర్స్ విక్రయదారులు ప్రభుత్వ నిబంధనలు, తప్పనిసరి

-దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపే పండుగ

-డి.ఎస్.పి మురళి నాయక్

పులివెందుల కదిలించే వార్త నవంబర్ 6



దీపావళి పండుగను పురస్కరించుకొని పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో బాణసంచా (క్రాకర్స్) విక్రయించే వ్యాపారులు ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వ నిబంధనలు మరియు సంబంధిత శాఖలు నిర్దేశించిన భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని బి, మురళి,ఎన్ డి పి ఓ పులివెందుల సూచించారు. ఈ సందర్భంగా డిఎస్పీ మురళి నాయక్ పాటించవలసిన సూచనలు తెలియజేస్తూ బాణసంచా విక్రయాల సమయంలో ఏమాత్రం నిర్లక్ష్యం వహించినా అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం మరియు ఆస్తి నష్టం జరిగే ప్రమాదం ఉన్నందున, క్రాకర్స్ విక్రయదారులు క్రింది సూచనలను ఖచ్చితంగా పాటించాలని తెలియజేశారు.

-క్రాకర్స్ విక్రయదారులు తప్పనిసరిగా పాటించవలసిన భద్రతా సూచనలు:

1.బాణసంచా విక్రయించడానికి సంబంధిత అధికారుల నుంచి తప్పనిసరిగా చెల్లుబాటు అయ్యే లైసెన్స్ మరియు అవసరమైన అనుమతులు పొందాలి. లైసెన్స్ లేకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ విక్రయాలు నిర్వహించరాదు.2.సంబంధిత అధికారులు అనుమతించిన ప్రదేశాల్లో మాత్రమే క్రాకర్స్ దుకాణాలను ఏర్పాటు చేయాలి. జనావాసాలు, రద్దీ ప్రాంతాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్లు మరియు ఇతర ప్రమాదకర ప్రదేశాలకు సమీపంలో దుకాణాలు ఏర్పాటు చేయరాదు.3.ప్రతి క్రాకర్స్ దుకాణంలో తప్పనిసరిగా ఇసుక బకెట్లు, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు వంటి అగ్నిమాపక పరికరాలను అందుబాటులో ఉంచుకోవాలి. అత్యవసర పరిస్థితుల్లో వాటిని ఎలా ఉపయోగించాలో దుకాణ సిబ్బందికి అవగాహన ఉండాలి.4.క్రాకర్స్ దుకాణాల వద్ద సిగరెట్లు, బీడీలు లేదా ఇతర పొగాకు ఉత్పత్తులను వినియోగించడం పూర్తిగా నిషేధం. దుకాణాల పరిసరాల్లో బహిరంగ మంటలు వెలిగించడం, వెల్డింగ్ పనులు నిర్వహించడం లేదా నిప్పు రవ్వలు ఏర్పడే పనులు చేయరాదు.5.విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదాలు జరగకుండా నాణ్యమైన విద్యుత్ వైరింగ్, పరికరాలు ఉపయోగించాలి. విద్యుత్ కనెక్షన్లు మరియు లైటింగ్ ఏర్పాట్ల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి.6.క్రాకర్స్ నిల్వలను లైసెన్స్‌లో అనుమతించిన పరిమితికి మించి ఉంచరాదు. బాణసంచాను నిబంధనలకు విరుద్ధంగా అధిక పరిమాణంలో నిల్వ చేయరాదు. నిల్వ చేసిన బాణసంచాను సురక్షితమైన పద్ధతిలో ఉంచాలి.7.బాణసంచా నిల్వ చేసే ప్రదేశాల్లోకి చిన్నపిల్లలు మరియు అనధికార వ్యక్తులు ప్రవేశించకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. దుకాణాల వద్ద పిల్లలు బాణసంచాతో ఆడుకోవడానికి లేదా వాటిని వెలిగించడానికి అనుమతించరాదు.8.క్రాకర్స్ దుకాణాల వద్ద ప్రజల రాకపోకలకు, వాహనాల రాకపోకలకు ఎలాంటి ఆటంకం కలగకుండా తగిన ఏర్పాట్లు చేసుకోవాలి. అత్యవసర వాహనాలు వెళ్లేందుకు అవసరమైన మార్గాలను ఎట్టి పరిస్థితుల్లోనూ అడ్డుకోరాదు.9.నిషేధిత బాణసంచా, అనుమతులు లేని పేలుడు పదార్థాలు మరియు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధమైన బాణసంచాను నిల్వ చేయడం లేదా విక్రయించడం చేయరాదు. అనుమతించిన శబ్ద పరిమితులు మరియు సమయ నిబంధనలను తప్పనిసరిగా పాటించాలి.10.పోలీస్, అగ్నిమాపక మరియు రెవెన్యూ శాఖల అధికారులు నిర్వహించే తనిఖీలకు క్రాకర్స్ విక్రయదారులు పూర్తిస్థాయిలో సహకరించాలి. అధికారులు సూచించిన భద్రతా చర్యలను వెంటనే అమలు చేయాలి.ఈ సందర్భంగా బి మురళి, ఎన్ డి పి ఓ పులివెందుల మాట్లాడుతూ, దీపావళి పండుగ ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపే పండుగ అని, అయితే బాణసంచా విక్రయాలు మరియు వినియోగం విషయంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా పెద్ద ప్రమాదాలకు దారితీసే అవకాశం ఉందని తెలిపారు. కాబట్టి క్రాకర్స్ వ్యాపారులు కేవలం వ్యాపార ప్రయోజనాలకే పరిమితం కాకుండా ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతకు అత్యంత ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు.ప్రభుత్వ నిబంధనలు మరియు భద్రతా ప్రమాణాలను ఉల్లంఘించి బాణసంచా విక్రయాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యం. క్రాకర్స్ విక్రయదారులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ, ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి పండుగను ప్రశాంతంగా, సురక్షితంగా మరియు ప్రమాదరహితంగా జరుపుకోవాలని బి,. మురళి, ఎన్ డి పి ఓ పులివెందుల కోరారు.

హత్య కేసులో నిందితుడికి జీవిత ఖైదు

-2017లో పాత కక్షలు, కుటుంబ కలహాల నేపథ్యంలో అన్నను కర్రతో దాడి చేసి హత్య చేసిన కేసులో నిందితుడికి శిక్ష

-నాణ్యమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణతో నేరం రుజువు.

-కేసులో సమర్థవంతంగా పనిచేసిన పోలీసు అధికారులు,

సిబ్బందిని అభినందించిన జిల్లా ఎస్పీ

తిరుపతి క్రైమ్ కదిలించే వార్త 6 నవంబర్



చేవట్టిన సీఐ ఎం. శ్రీనివాసరావు, కోర్టు లైజన్ ఆఫీసర్ డి. మల్లికార్జున, కోర్టు కానిస్టేబుల్ కె. రామకృష్ణలను నాయుడుపేట డీఎస్పీ జి. చెంచుబాబు మరియు జిల్లా ఎస్పీ శ్రీ ఎల్. సుబ్బరాయుడు, ఐపీఎస్., గారు ప్రత్యేకంగా అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, నేరాలకు పాల్పడిన వ్యక్తులకు చట్టప్రకారం శిక్ష పడేలా దర్యాప్తు నుంచి కోర్టు విచారణ వరకు ప్రతి దశలోనూ పోలీసులు బాధ్యతాయుతంగా, సమర్థవంతంగా పనిచేయాలని సూచించారు. బాధితులకు న్యాయం జరిగేలా నాణ్యమైన దర్యాప్తు, పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణతో పాటు గుడ్ ట్రయల్ మానిటరింగ్ ద్వారా కోర్టు విచారణను నిరంతరం పర్యవేక్షించాలని తెలిపారు.నేరస్తులకు శిక్ష పడేలా నాణ్యమైన దర్యాప్తు, సమర్థవంతమైన ప్రాసిక్యూషన్, నిరంతర కోర్టు వర్యవేక్షణకు తిరుపతి జిల్లా పోలీస్ శాఖ అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.

చిరుధాన్యాల ఆహారంతో ఆరోగ్యకరమైన జీవనశైలి

-సంప్రదాయ ఆహారపు అలవాట్లతో సంపూర్ణ ఆరోగ్యం.. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ కార్యక్రమం.. మిల్లెట్ ఫుడ్‌స్టాల్ ఏర్పాటు

వేంపల్లె నవంబర్ 6 (కదిలించే వార్త):



విద్యార్థుల్లో చిరుధాన్యాల వినియోగంపై అవగాహన పెంపొందించడంతో పాటు ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, పర్యావరణహిత జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో వేంపల్లెలోని వై.ఎస్.ఆర్. వివేకానంద ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించారు.బ్రిక్స్ సస్టైనబుల్ లైఫ్‌స్టైల్ 2026లో భాగంగా కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్-I, II ఆధ్వర్యంలో మిల్లెట్ ఆధారిత ఆహార ప్రదర్శన, ఫుడ్‌స్టాల్‌ను ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె. ఉషశ్రీ మాట్లాడుతూ చిరుధాన్యాలు పోషక విలువలు సమృద్ధిగా కలిగిన ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలని పేర్కొన్నారు. వీటిని రోజువారీ ఆహారంలో భాగం చేసుకోవడం ద్వారా ఆరోగ్యాన్ని కాపాడుకోవచ్చని తెలిపారు. ‘ఆరోగ్యంగా తినండి.. స్థిరంగా జీవించండి’ (ఈట్ హెల్త్ .. లైవ్ సూస్తాయినాబ్లీ) అనే నినాదంతో విద్యార్థులు చిరుధాన్యాల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో విద్యార్థులు తమ ఇళ్ల నుంచి చిరుధాన్యాలతో తయారు చేసిన వివిధ రకాల ఆహార పదార్థాలను తీసుకొచ్చి ప్రత్యేక ఫుడ్‌స్టాల్‌ను ఏర్పాటు చేశారు. వాటిని అధ్యాపకులు, తోటి విద్యార్థులకు పరిచయం చేస్తూ చిరుధాన్యాల పోషక విలువలు, ప్రాధాన్యతను వివరించారు. సంప్రదాయ ఆహారపు అలవాట్లను తిరిగి ప్రోత్సహిస్తూ ఆరోగ్యకరమైన జీవనశైలిని అలవర్చుకోవాలని సందేశమిచ్చారు.అధ్యాపకులు, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొనడంతో కార్యక్రమం విజయవంతమైంది. ఈ కార్యక్రమాన్ని ఎన్ఎస్ఎస్ యూనిట్-I ప్రోగ్రామ్ ఆఫీసర్ ఎ. కుమార్ రాజా, యూనిట్-II ప్రోగ్రామ్ ఆఫీసర్ కె. జనార్దన్ సమన్వయం చేశారు.

దీపావళి వేళ క్రాకర్స్ విక్రయదారులు నిబంధనలు పాటించాలి

-భద్రతా ప్రమాణాలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు.. పులివెందుల ఎస్‌డీపీఓ

బి. మురళి హెచ్చరిక

వేంపల్లె నవంబర్ 6(కదిలించే వార్త):



దీపావళి పండుగను పురస్కరించుకొని పులివెందుల సబ్ డివిజన్ పరిధిలో బాణసంచా (క్రాకర్స్) విక్రయించే వ్యాపారులు ప్రభుత్వ నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని పులివెందుల ఎస్‌డీపీఓ బి. మురళి సూచించారు. ప్రజల ప్రాణాలు, ఆస్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని క్రాకర్స్ విక్రయాల విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా క్రాకర్స్ విక్రయదారులకు పలు భద్రతా సూచనలు జారీ చేశారు. బాణసంచా విక్రయించేందుకు సంబంధిత అధికారుల నుంచి చెల్లుబాటు అయ్యే లైసెన్సులు, అనుమతులు తప్పనిసరిగా పొందాలని తెలిపారు. అధికారులు అనుమతించిన ప్రదేశాల్లోనే దుకాణాలు ఏర్పాటు చేయాలని, జనావాసాలు, రద్దీ ప్రాంతాలు, పెట్రోల్ బంకులు, గ్యాస్ గోడౌన్ల సమీపంలో విక్రయ కేంద్రాలు ఏర్పాటు చేయరాదన్నారు.ప్రతి దుకాణంలో ఇసుక, నీటి బకెట్లు, ఫైర్ ఎక్స్‌టింగ్విషర్లు అందుబాటులో ఉంచుకోవాలని, నిబ్బందికి వాటి వినియోగంపై అవగాహన కల్పించాలని సూచించారు. దుకాణాల వద్ద సిగరెట్లు, బీడీలు తాగడం, బహిరంగ మంటలు వెలిగించడం, వెల్డింగ్ పనులు నిర్వహించడం పూర్తిగా నిషేధమన్నారు. విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రమాదాలు జరగకుండా నాణ్యమైన వైరింగ్, విద్యుత్ పరికరాలు వినియోగించాలని పేర్కొన్నారు.లైసెన్స్‌లో అనుమతించిన పరిమితికి మించి బాణసంచా నిల్వ చేయరాదని, చిన్నపిల్లలు, అనధికార వ్యక్తులు నిల్వ కేంద్రాల్లోకి ప్రవేశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలని తెలిపారు. దుకాణాల వద్ద ప్రజలు, వాహనాల రాకపోకలకు ఆటంకం కలగకుండా చూడాలని, అత్యవసర వాహనాల రాకపోకలకు మార్గం కల్పించాలన్నారు. నిషేధిత బాణసంచా, అనుమతులు లేని పేలుడు పదార్థాలను నిల్వ చేయడం, విక్రయించడం చేయరాదని, శబ్ద పరిమితులు, సమయ నిబంధనలు పాటించాలని సూచించారు.పోలీస్, అగ్నిమాపక, రెవెన్యూ శాఖల అధికారులు నిర్వహించే తనిఖీలకు వ్యాపారులు పూర్తిస్థాయిలో సహకరించాలని, అధికారులు సూచించిన భద్రతా చర్యలను వెంటనే అమలు చేయాలని కోరారు.దీపావళి ప్రతి ఒక్కరి జీవితాల్లో ఆనందాన్ని నింపే పండుగ అయినప్పటికీ, బాణసంచా విక్రయాలు, వినియోగంలో చిన్నపాటి నిర్లక్ష్యం కూడా అగ్నిప్రమాదాలు, ప్రాణనష్టం, ఆస్తి నష్టానికి దారితీస్తుందని ఎస్‌డీపీఓ హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించి విక్రయాలు నిర్వహించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు.ప్రజల భద్రతే పోలీస్ శాఖ ప్రధాన లక్ష్యమని, క్రాకర్స్ వ్యాపారులు పోలీసుల సూచనలు పాటించడంతో పాటు ప్రజలు కూడా తగిన జాగ్రత్తలు తీసుకొని దీపావళి వండుగను ప్రశాంతంగా, సురక్షితంగా జరుపుకోవాలని ఎస్‌డీపీఓ బి. మురళి కోరారు.

స్థానిక సంస్థలకు ఎన్నికలు అవసరమా? నామినేట్ చేస్తే సరిపోదా?

-2021లోనూ, 2026లోనూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరగలేదు.. అధికార దుర్వినియోగమే కనిపించింది

-స్థానిక సంస్థల ఎన్నికల విజయాలు సార్వత్రిక ఎన్నికలకు ప్రతిబింబం కాదు.. అవి బలుపు కాదు, వాపు మాత్రమే

-రాజ్యసభ మాజీ సభ్యుడు డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి వ్యాఖ్యలు

వేంపల్లె నవంబర్ 6 (కదిలించే వార్త):

స్థానిక సంస్థల ఎన్నికల ప్రక్రియను 2021, 2026 సంవత్సరాల్లో పరిశీలించిన తర్వాత స్థానిక సంస్థలకు ఎన్నికలు అవసరమా? నామినేట్ చేస్తే సరిపోదా? అనే అభిప్రాయం మెజారిటీ ప్రజల్లో కలుగుతోందని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసి రెడ్డి అన్నారు. శుక్రవారం వేంపల్లెలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2021లో కుప్పం నియోజకవర్గంలో, 2026లో పులివెందుల నియోజకవర్గంలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల తీరును ప్రస్తావిస్తూ విమర్శలు గుప్పించారు.2019 అసెంబ్లీ ఎన్నికల్లో కుప్పం నియోజకవర్గం నుంచి టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు 30,722 ఓట్ల మెజారిటీతో విజయం సాధించారని గుర్తుచేశారు. అయితే 2021లో రాష్ట్రంలో వైసీపీ అధికారంలో ఉండగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కుప్పం మున్సిపాలిటీతో పాటు కుప్పం, రామకుప్పం, శాంతిపురం, గుడిపల్లి మండలాల్లోని నాలుగు జడ్పీటీసీలు, నాలుగు మండల పరిషత్తులను వైసీపీ కైవసం చేసుకుందని పేర్కొన్నారు.అదేవిధంగా 2024 సార్వత్రిక ఎన్నికల్లో పులివెందుల అసెంబ్లీ నియోజకవర్గం నుంచి వైసీపీ అభ్యర్థి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి 61,176 ఓట్ల మెజారిటీతో గెలుపొందారని తెలిపారు. అయితే 2026లో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో పులివెందుల మున్సిపాలిటీతో పాటు ఏడు మండల పరిషత్తులను టీడీపీ కూటమి కైవసం చేసుకుందని అన్నారు. ఏడు జడ్పీటీసీ స్థానాల్లో మూడు ఏకగ్రీవం కాగా, 65 ఎంపీటీసీ స్థానాలకు గాను 64 స్థానాలను కూటమి దక్కించుకుందని వివరించారు. ఈ రెండు సందర్భాలను పరిశీలిస్తే నాడు, నేడు స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా, ప్రజాస్వామ్యబద్ధంగా జరిగాయా? అనే అనుమానాలు కలుగుతున్నాయని తులసిరెడ్డి వ్యాఖ్యానించారు. నాడు అధికార దుర్వినియోగం జరిగిందని విమర్శించిన ఆయన, నేడు కూడా అదే పరిస్థితి కనిపించిందని ఆరోపించారు. భవిష్యత్తులోనూ ఇదే ధోరణి కొనసాగితే స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించడం కంటే నామినేట్ చేయడమే మేలనే అభిప్రాయం ప్రజల్లో కలిగే ప్రమాదం ఉందన్నారు.తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) బోర్డుతో పాటు వివిధ ట్రస్టు బోర్డులు, మార్కెట్ కమిటీలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు, సింగిల్ విండోల చైర్మన్లు, సభ్యులను నామినేట్ చేస్తున్న తరహాలోనే స్థానిక సంస్థలకూ నామినేషన్ల ద్వారా నియామకాలు చేపడితే సరిపోతుందని తన అభిప్రాయాన్ని వ్యక్తం చేశారు.స్థానిక సంస్థల ఎన్నికల ఫలితాలు సార్వత్రిక ఎన్నికల ఫలితాలకు ప్రతిబింబం కావని తులసిరెడ్డి అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించినంత మాత్రాన అది శాశ్వత రాజకీయ ఆధిపత్యానికి సంకేతం కాదని, 'బలుపు కాదు.. వాపు మాత్రమే' అని వ్యాఖ్యానించారు.2021 స్థానిక సంస్థల ఎన్నికల్లో వైసీపీ 13 మున్సిపల్ కార్పొరేషన్లకు 13, 87 మున్సిపాలిటీలకు 84, 13 జిల్లా పరిషత్తులకు 13, 652 జడ్పీటీసీలకు గాను 637 స్థానాలు, 9,700 ఎంపీటీసీలకు గాను 8,265 స్థానాలు గెలుచుకుందని గుర్తుచేశారు. అప్పటి విజయాలతో మరో 30 ఏళ్ల పాటు వైసీపీనే అధికారంలో ఉంటుందని, జగన్‌మోహన్‌రెడ్డే ముఖ్యమంత్రిగా కొనసాగుతారని ఆ పార్టీ శ్రేణులు భావించాయని అన్నారు.అయితే 2024 సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ 151 ఎమ్మెల్యే స్థానాల నుంచి కేవలం 11 స్థానాలకే పరిమితమైందని పేర్కొన్నారు. స్థానిక ఎన్నికల్లో ఘన విజయం సాధించిన పార్టీలు అతిగా



సంబరపడాల్సిన అవసరం లేదని, ఓడిపోయిన పార్టీలు నిరాశ చెందాల్సిన అవసరం లేదని అన్నారు.స్థానిక సంస్థలకు విధులు, నిధులు, అధికారాలు కల్పించాలి 73వ రాజ్యాంగ సవరణ ప్రకారం 11వ షెడ్యూల్‌లోని 29 అంశాలకు సంబంధించి గ్రామీణ స్థానిక సంస్థలకు, 74వ రాజ్యాంగ సవరణ ప్రకారం 12వ షెడ్యూల్‌లోని 18 అంశాలకు సంబంధించి పట్టణ స్థానిక సంస్థలకు రాష్ట్ర ప్రభుత్వం విధులు, నిధులు, అధికారాలను బదిలీ చేయాల్సి ఉందని తులసిరెడ్డి వివరించారు.అయితే ఆ దిశగా పూర్తిస్థాయిలో బదిలీ జరగకపోవడంతో గ్రామీణ, పట్టణ స్థానిక సంస్థలు నిర్వీర్యమై ఉత్సవ విగ్రహాలుగా మారాయని విమర్శించారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు బదిలీ చేయాల్సిన విధులు, నిధులు, అధికారాలను కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

మాజీ గ్రామపంచాయతీ అధికారిని పరామర్శించిన తులసిరెడ్డి

-అనారోగ్యంతో చికిత్స పొందిన నాగభూషణ్‌రెడ్డికి పరామర్శ.. త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష



వేంపల్లె నవంబర్ 6 (కదిలించే వార్త):

వేంపల్లి మాజీ గ్రామపంచాయతీ అధికారి నాగభూషణ్‌రెడ్డిని రాజ్యసభ మాజీ సభ్యుడు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మీడియా చైర్మన్ డాక్టర్ నర్రెడ్డి తులసిరెడ్డి పరామర్శించారు. ఊపిరితిత్తులకు సంబంధించిన అనారోగ్య సమస్యతో బాధపడుతున్న నాగభూషణ్‌రెడ్డి కడపలోని శ్రీకర్ ఆసుపత్రిలో వైద్య చికిత్స పొందారు. చికిత్స అనంతరం వేంపల్లిలోని తన స్వగృహానికి చేరుకున్నారు. ఈ విషయం తెలుసుకున్న తులసిరెడ్డి శుక్రవారం ఆయన నివాసానికి వెళ్లి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నాగభూషణ్‌రెడ్డి త్వరగా కోలుకొని సంపూర్ణ ఆరోగ్యంతో ఉండాలని తులసిరెడ్డి ఆకాంక్షించారు. ఆయనతో పాటు కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు డాక్టర్ సుబ్రహ్మణ్యం, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అమర్నాథ్‌రెడ్డి, తోపిరెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి, చాగలేటి వెంకటేశు తదితరులు నాగభూషణ్‌రెడ్డిని పరామర్శించారు.

తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన తిరుపతి 46వ డివిజన్ కార్పొరేటర్ శ్రీమతి విజయ మునిశేఖర్ రాయల్

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 6 నవంబర్

తిరుపతి నగరపాలక సంస్థ 46వ డివిజన్ కూటమి బలపరిచిన కార్పొరేటర్ గా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీమతి విజయ మునిశేఖర్ రాయల్ తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి గారిని శాలువా, పుష్పగుచ్ఛంతో ఘనంగా సత్కరించారు.అనంతరం 46వ డివిజన్ పరిధిలోని అభివృద్ధి పనులు, మౌలిక వసతుల కల్పనపై ఆయనతో చర్చించారు.





తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన 32వ డివిజన్ కార్పొరేటర్ బట్టే వెంకట కీర్తి

తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 6 నవంబర్

తిరుపతి నగరపాలక సంస్థ పరిధిలోని 32వ డివిజన్ నుండి కూటమి బలవరిచిన తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కార్పొరేటర్ బట్టే వెంకట కీర్తి తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా తుడా చైర్మన్ ని కలిసి శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేసి శు భాకాంక్షలు తెలిపారు.అనంతరం 32వ డివిజన్ పరిధిలోని ప్రధాన సమస్యలు, పెండింగ్‌లో ఉన్న మౌలిక వసతుల పనులు, డివిజన్ సమగ్ర అభివృద్ధిపై ఆయనతో ప్రత్యేకంగా చర్చించారు.నగరపాలక సంస్థ పరిధిలోని డివిజన్ల అభివృద్ధికి





తుడా ఎల్లవ్వుడూ పూర్తి సహకారం అందిస్తుందని భరోసా ఇచ్చారు.ప్రజా సమస్యల పరిష్కారంలో నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ, డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని కార్పొరేటర్‌కు సూచించారు.

మేయర్ రమేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి లీలావతి గారి భౌతికకాయానికి నివాళులర్పించారు





అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :

అనంతపురం అర్బన్ పరిధిలోని రాజీవ్ కాలనీ పంచాయితీ వైయస్సార్ సీపీ నాయకురాలు లీలావతి గారు అనారోగ్యంతో మరణించారు. విషయం తెలుసుకున్న అనంతపురం మేయర్ రమేష్ గౌడ్ స్థానిక నాయకులతో కలిసి లీలావతి గారి భౌతికకాయానికి నివాళులర్పించారు.

నందీశ్వరాలయంలో మూడు అంగళ్ల కౌలుకు సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం

-నవంబర్ 7 నుంచి 9 వరకు టెండర్ల స్వీకరణ.. రెండేళ్ల కాలపరిమితికి కౌలు హక్కుల కేటాయింపు

వేంపల్లె నవంబర్ 6(కదిలించే వార్త):

వేంపల్లి మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వరాలయానికి సంబంధించిన మూడు అంగళ్ల కౌలు హక్కుల కేటాయింపు కోసం దేవస్థాన పాలకమండలి సీల్డ్ టెండర్లు, బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు ప్రకటించింది. ఆసక్తి గల వ్యక్తుల నుంచి నవంబర్ 7వ తేదీ నుంచి 9వ తేదీ వరకు టెండర్లను స్వీకరించనున్నట్లు వెల్లడించింది.ఈ నెల 9వ తేదీ సాయంత్రం 5 గంటల వరకు దేవస్థాన కార్యాలయంలో సీల్డ్ టెండర్లను సమర్పించవచ్చని పేర్కొంది. గడువు ముగిసిన అనంతరం అధికారుల సమక్షంలో టెండర్లను తెరిచి పరిశీలించనున్నారు.దేవస్థానానికి చెందిన మూడు అంగళ్లకు విడివిడిగా కాకుండా కలిపి ఒకేసారి కౌలు హక్కులు కేటాయించనున్నారు. ఆసక్తి గల వారు మూడు అంగళ్లకు కలిపి ఒకే మొత్తాన్ని టెండర్‌లో కోట్ చేయాలి. సీల్డ్ టెండర్లలో అత్యధికంగా కోట్ చేసిన మొత్తాన్ని బహిరంగ వేలానికి ప్రారంభ ధరగా నిర్ణయిస్తారు. అనంతరం అర్హులైన టెండరుదారుల మధ్య బహిరంగ వేలం నిర్వహించి అత్యధిక మొత్తం పాడిన వ్యక్తికి కౌలు హక్కులు కేటాయిస్తారు.బహిరంగ వేలానికి ఎవరూ హాజరుకాని పక్షంలో సీల్డ్ టెండర్లలో అత్యధిక మొత్తం కోట్ చేసిన వ్యక్తికే ఆ మొత్తానికి మూడు అంగళ్ల కౌలు హక్కులు కేటాయిస్తారు.కౌలు హక్కులు పొందిన వ్యక్తి రెండేళ్లపాటు అంగళ్లను నిర్వహించుకోవచ్చు. మూడు నెలల కౌలుకు సమానమైన మొత్తాన్ని డిపాజిట్‌గా చెల్లించాలి. రెండేళ్ల కాలపరిమితి పూర్తయిన తర్వాత ఎలాంటి బకాయిలు, ఒప్పంద ఉల్లంఘనలు లేకపోతే డిపాజిట్ మొత్తాన్ని తిరిగి చెల్లిస్తారు. దేవస్థాన నిబంధనలకు లోబడి అంగళ్లను సబ్‌రెంట్‌కు ఇచ్చుకునే అవకాశం కూడా కల్పించారు.టెండర్ సమర్పించేవారు తమ పూర్తి పేరు, నివాస చిరునామా, ఆధార్ కార్డు జిరాక్స్ ప్రతితో పాటు మూడు అంగళ్లకు కలిపి కోట్ చేసిన మొత్తాన్ని సీల్డ్ కవర్‌లో ఉంచి దేవస్థాన కార్యాలయంలో అందజేయాలి.నిర్ణీత గడువు తర్వాత టెండర్లు స్వీకరించబోమని, వేలం ప్రక్రియకు సంబంధించి దేవస్థాన పాలకమండలి నిర్ణయమే తుది నిర్ణయమని నిర్వాహకులు స్పష్టం చేశారు. ఆసక్తి గల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆలయ చైర్మన్, పాలకమండలి సభ్యులు కోరారు.వివరాలకు: 6304902130

కార్తీక మాసంలో నెల రోజుల పాటు ఆకాశ దీపారాధన

-నందీశ్వరాలయంలో ప్రత్యేక దీపసేవ.. తైల సమర్పణకు భక్తులకు ఆలయ నిర్వాహకుల పిలుపు

వేంపల్లె నవంబర్ 6 (కదిలించే వార్త):

పవిత్ర కార్తీక మాసాన్ని పురస్కరించుకొని వేంపల్లి మండలం నందిపల్లి గ్రామంలోని శ్రీ నందీశ్వర స్వామివారి ఆలయంలో నెల రోజుల పాటు ఆకాశ దీపారాధన నిర్వహించనున్నట్లు ఆలయ నిర్వాహకులు తెలిపారు. ఈ నెల 10వ తేదీ మంగళవారం నుంచి కార్తీక మాసం ముగిసే వరకు ప్రతిరోజూ ఆకాశ దీపాన్ని వెలిగించనున్నట్లు పేర్కొన్నారు. కార్తీక మాసంలో దీపారాధనకు విశేష ప్రాధాన్యత ఉన్న నేపథ్యంలో భక్తుల భాగస్వామ్యంతో ఈ ప్రత్యేక సేవను నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నట్లు వెల్లడించారు. ఆకాశ దీపారాధన నిరంతరాయంగా కొనసాగేందుకు అవసరమైన నూనెను భక్తులు తమ వంతుగా సమర్పించి తైల సమర్పణ సేవలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ పవిత్ర సేవలో పాల్గొని శ్రీ నందీశ్వర స్వామివారి అనుగ్రహానికి పాత్రులు కావాలని భక్తులకు విజ్ఞప్తి చేశారు.తైల సమర్పణ చేయదలచిన భక్తులు ఆయుష్ స్వామి (ఫోన్: 9171905605)ను సంప్రదించాలని ఆలయ నిర్వాహకులు సూచించారు.

తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసిన 47వ డివిజన్ తెదేపా కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ





తిరుపతి కార్పొరేషన్ కదిలించే వార్త 06 నవంబర్

తిరుపతి నగరపాలక సంస్థ వరిధిలోని 47వ డివిజన్ నుంచి తెదేపా కూటమి బలపరిచిన అభ్యర్థిగా ఘన విజయం సాధించిన కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ , తుడా చైర్మన్ తిరుమల తిరుపతి దేవస్థానం ఎక్స్ అఫిషియో మెంబర్ తెదేపా తిరుపతి పార్లమెంట్ ప్రధాన కార్యదర్శి డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆర్సీ మునికృష్ణ తుడా చైర్మన్ డాక్టర్ డాలర్స్ దివాకర్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సత్కరించారు.ఎన్నికల్లో గెలిపించిన ప్రజలకు నిరంతరం అందుబాటులో ఉంటూ, డివిజన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని కార్పొరేటర్ ఆర్సీ మునికృష్ణ గారు తెలిపారు.

అనంతపురం అభివృద్ధ్ధే లక్ష్యంగా పనిచేయండి









-ప్రజల నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకోండి
-డివిజన్ స్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాలి
-అవినీతి వ్యవహారాలు, వివాదాలకు దూరంగా ఉండండి
-పదవులంటే అలంకారం కాదు.. సేవ చేసే అవకాశం
-వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచన

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :

అనంతపురం నగర అభివృద్ధ్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన రమేష్‌గౌడ్‌తో పాటు కార్పొరేటర్లుగా గెలిచిన, ఓడిపోయిన అభ్యర్థులు, స్థానిక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం వెనుక ప్రతి ఒక్కరి కష్టం ఉందన్నారు. అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసినా భయపడలేదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కొన్ని డివిజన్లలో కార్పొరేటర్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. ఓటమికి ఎవరూ చింతించాల్సిన అవసరం లేదని, మనమంతా బలంగా నిలబడడం వల్లే మేయర్ స్థానాన్ని గెలుచుకోగలిగామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారంతా ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. అవినీతికి తావులేకుండా అనంతపురం నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే మన ముందున్న ప్రథమ కర్తవ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు ఎక్కువయ్యాయన్నారు. ప్రజలు అన్నింటినీ గమనించే వైసీపీకి పట్టం కట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికీ రాదని, వచ్చిన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేయర్, కార్పొరేటర్ పదవులు అంటే అధికారం చలాయించడానికి కాదని, ప్రజలకు సేవ చేసే అవకాశాలు అని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వీలైంత వరకు డివిజన్ స్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మేయర్‌గా గెలిచిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి అనంతపురం నగరాన్ని సుందరమైన, స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుదామన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలిపారు. తనను మేయర్‌గా గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

రేణుక ఎల్లమ్మ దేవాలయంలో మేయర్ రమేష్ గౌడ్ ప్రత్యేక పూజలు






అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :

అనంతపురం నగర శివారులోని రాయల్ నగర్‌లో ఉన్న శ్రీ రేణుక ఎల్లమ్మ దేవాలయాన్ని అనంతపురం నగరపాలక సంస్థ మేయర్ చిట్టూరు రమేష్ గౌడ్ సందర్శించారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి నగర ప్రజల సంక్షేమం, తన పాలనా బాధ్యతల కోసం దైవాన్ని ప్రార్థించారు.ఎతఈ సందర్భంగా ఆలయ పూజారులు వేద మంత్రోచ్చారణలతో పూజలు నిర్వహించి మేయర్ రమేష్ గౌడ్‌కు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అమ్మవారి ఆశీస్సులతో నగరంలో అన్ని వర్గాల ప్రజల కోసం పనిచేసేందుకు సంకల్పించానని ఆయన తెలిపారు. ఆలయ దర్శనం అనంతరం మేయర్ రమేష్ గౌడ్ ఈడిగ గౌడ సంఘం నాయకులు, సభ్యులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా నగర అభివృద్ధి, స్థానిక సమస్యలు, సామాజిక సంక్షేమం వంటి అంశాలపై విస్తృతంగా చర్చించారు. గౌడ సంఘం నాయకులు మేయర్‌గా రమేష్ గౌడ్ విజయానికి అభినందనలు తెలిపారు. నగరంలోని అన్ని ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యం ఇవ్వాలని, ప్రజల సమస్యలను త్వరగా పరిష్కరించాలని వారు కోరారు.

ఒక్క మేయర్ గెలిచినందుకే ఇంతే అరాచకమా..?

- వైసీపీ నాయకుల దాడిపై తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం





-మహిళలు, మైనర్ బాలికపై కూడా దాడి చేశారు
-ఈ విషయాన్ని మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామన్న టిడిపి నేతలు

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :

రాష్ట్రంలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో కేవలం అనంతపురం మేయర్ స్థానాన్ని గెలుచుకున్న వైసిపి నాయకులు... అదే రోజు రాత్రి ఇష్టానుసారంగా దాడులకు పాల్పడ్డారని తెలుగుదేశం పార్టీ నాయకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. వైసిపి నేతల దాడిలో గాయపడ్డ వారిని అనంతపురం ప్రభుత్వాసుపత్రిలో టిడిపి నేతలు పరామర్శించారు. వారికి ధైర్యం చెప్పి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ఈ సందర్భంగా టిడిపి నాయకులు మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల్లో వైసీపీ నాయకులు గెలవగానే మూడవ డివిజన్ కి చెందిన టిడిపి అభ్యర్థిని రాధాతోపాటు ఆమె భర్తపై ఇష్టానుసారంగా దాడులు చేశారన్నారు. 37వ డివిజన్లో మహిళలపై దాడికి పాల్పడ్డారన్నారు. కేవలం ఒక వ్యక్తి తెలుగుదేశం పార్టీ కోసం పని చేస్తున్నారన్న కారణంతో ఆయన కుమార్తె, 16 ఏళ్ల మైనర్ బాలికపై దాడికి పాల్పడ్డారని ఆరోపించారు. ఇష్టానుసారంగా కాళ్లతో తంతూ కర్రలతో దాడులు చేశారన్నారు. ఎన్నికల్లో గెలిస్తే ఇలాంటి దాడులు చేస్తారా అని వారు నిలదీశారు. రమేష్ గౌడ్ ఇక మేయర్ గా ప్రజలకు ఏం సేవ చేస్తారని ప్రశ్నించారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ద్వారా మంత్రి నారా లోకేష్ దృష్టికి తీసుకెళ్తామని కచ్చితంగా వీరికి బుద్ధి చెప్పి తీరుతామన్నారు. ప్రజాస్వామ్యంలో ఇలాంటి దాడులు ఎంత మాత్రం సరికావన్నారు. వైసీపీ నాయకులు ఒక్కచోట గెలిస్తే ఇంత అరాచకం ఉంటే.. ఇక రాష్ట్రమంతా గెలిస్తే పరిస్థితి ఏంటో ప్రజలు ఊహించుకోవాలన్నారు. అనంతపురం గడ్డ అనంత అడ్డా అంటూ వైసీపీ నాయకులు పెట్రేగిపోతున్నారని.. ఇది ఎవరి అడ్డా కాదని ప్రజలందరూ నివసించే ప్రాంతమని స్పష్టం చేశారు. వైసిపి నాయకులు చేసిన ఈ దాడులకు ప్రజాస్వామ్యబద్ధంగా తాము కూడా బుద్ధి చెబుతామని టిడిపి నేతలు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు సరిపుటి రమణ, ప్రసన్న లక్ష్మి, వరిమి రాజారావు, జయమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సంగా తేజస్విని, టిడిపి నాయకులు డిష్ నాగరాజు, లక్ష్మీనాయుడమ్మ, మోహన్ కుమార్, రామకృష్ణ, కృష్ణం రఘు, చంద్రకళ, ముస్వర్ తదితరులు పాల్గొన్నారు.

చీరాలలో 10 స్థానాల్లో గెలుపు.. కాంగ్రెస్ పార్టీనే ఇక ప్రత్యామ్నాయం: షర్మిల

-చీరాల మున్సిపాలిటీలో 10 స్థానాల్లో కాంగ్రెస్ విజయం
-42 స్థానాల్లో పోటీ చేసిన కాంగ్రెస్.. చాలా చోట్ల రెండో స్థానంలో నిలిచిన పార్టీ
-ఆమంచి కృష్ణమోహన్ కృషిని ప్రశంసించిన పీసీసీ చీఫ్ షర్మిల
-పీఠం దక్కకపోయినా ఇది నైతిక విజయమన్న షర్మిల
-కూటమి నిర్లక్ష్యాన్ని ఎండగట్టాలని వార్డు సభ్యులకు సూచన



కదిలించే వార్త, నవంబర్ 06 :

చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు సాధించిన విజయాన్ని ఏపీ పీసీసీ చీఫ్ వైఎస్ షర్మిల ప్రశంసించారు. ఈ ఫలితాల్లో కీలక పాత్ర పోషించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు, రాష్ట్ర పీఏసీ సభ్యుడు, మాజీ ఎమ్మెల్యే ఆమంచి కృష్ణమోహన్‌కు ఆమె హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. 44 స్థానాల్లో భాగంగా కాంగ్రెస్ 42 చోట్ల అభ్యర్థులను నిలబెట్టింది. వారిలో 10 మందిని గెలిపించడంతో పాటు, మిగతా స్థానాల్లోనూ పార్టీని రెండో స్థానంలో నిలబెట్టడంలో ఆమంచి ప్రత్యక్షంగా కృషి చేశారని షర్మిల పేర్కొన్నారు. “కాంగ్రెస్ సారథ్యంలో చీరాలలో అభ్యర్థుల గెలుపు మీ కష్టానికి దక్కిన ప్రతిఫలం. స్థానికంగా ప్రజా సమస్యలపై మీ అకుంఠిత పోరాట పటిమకు నిదర్శనం” అని ఆమె అన్నారు. చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం నిజమైన ప్రజాస్వామ్య విజయమని, రాష్ట్ర అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీనే ఇక ప్రత్యామ్నాయమనడానికి ఇదొక సంకేతమని ఆమె వ్యాఖ్యానించారు. ప్రజల గొంతుకను నొక్కివట్టాలని చూసిన కూటమి శక్తులను ఎదురించి, అధికార బలాన్ని తట్టుకుని, ప్రలోభాలకు లొంగకుండా ప్రజా పక్షాన నిలిచి గెలిచిన వార్డు సభ్యులను షర్మిల అభినందించారు. అహర్నిశలు శ్రమించిన కార్యకర్తలకు, కాంగ్రెస్ అభ్యర్థులను నమ్మి ఓటేసిన చీరాల ప్రజలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపాలిటీ పీఠాన్ని కైవసం చేసుకోలేకపోయినా, గౌరవప్రదమైన స్థానాలు దక్కించుకుని ప్రతిపక్ష పాత్ర పోషించబోతున్న కాంగ్రెస్‌దే చీరాలలో అసలైన నైతిక విజయమని ఆమె అన్నారు. చీరాల ప్రజల సమస్యలపై నిరంతరం పోరాడుతూ, కూటమి నిర్లక్ష్యాన్ని ఎప్పటికప్పుడు ఎండగట్టేలా అసలైన ప్రతిపక్ష పాత్ర పోషించాలని ఆమె సూచించారు. గెలుపొందిన కాంగ్రెస్ వార్డు సభ్యులు అంకితభావంతో పనిచేస్తారని ఆశిస్తున్నట్లు షర్మిల తెలిపారు.

ఏపీలో జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ రేపే.. తేలనున్న అభ్యర్థుల భవితవ్యం

-రేపు ఉదయం 8 గంటలకు పరిషత్ ఎన్నికల ఓట్ల లెక్కింపు
-రాష్ట్రవ్యాప్తంగా 70.72 శాతం పోలింగ్ నమోదు
-విశాఖలో అత్యధికంగా 82.51 శాతం, అల్లూరిలో అత్యల్పంగా 62.01 శాతం
-28 జిల్లాల్లో 365 కౌంటింగ్ కేంద్రాలు, 30 వేలకు పైగా సిబ్బంది
-మధ్యాహ్నానికి ఎంపీటీసీ, రాత్రికి జడ్పీటీసీ ఫలితాలు వచ్చే అవకాశం



కదిలించే వార్త, నవంబర్ 06 :

ఆంధ్రప్రదేశ్‌లో ఎంపీటీసీ, జడ్పీటీసీ (పరిషత్) ఎన్నికల ఓట్ల లెక్కింపు శనివారం (నవంబర్ 7) ఉదయం 8 గంటలకు ప్రారంభం కానుంది. ఇందుకోసం రాష్ట్ర ఎన్నికల సంఘం అన్ని ఏర్పాట్లనూ పూర్తి చేసింది. ఏకగ్రీవాలు పోగా సుమారు 7,767 ఎంపీటీసీ, 582 జడ్పీటీసీ స్థానాలకు ఓట్ల లెక్కింపు జరగనుంది.

-70.72 శాతం పోలింగ్

నవంబర్ 5న ఉదయం 7 నుంచి సాయంత్రం 5 గంటల వరకు బ్యాలెట్ పేపర్ల ద్వారా పోలింగ్ జరిగింది. ఎంపీటీసీ ఎన్నికలకు గులాబీ రంగు, జడ్పీటీసీ ఎన్నికలకు తెలుపు రంగు బ్యాలెట్ పేపర్లను ఉపయోగించారు. వర్షాలు, వరదల కారణంగా 5 మండలాల్లో, సాంకేతిక సమస్యల వల్ల మరికొన్ని చోట్ల రీపోలింగ్ అవసరమైంది. ఇది నవంబర్ 6న ప్రశాంతంగా ముగిసిందని అధికారులు తెలిపారు. రాష్ట్ర ఎన్నికల సంఘం ప్రకటించిన తుది గణాంకాల ప్రకారం మొత్తం పోలింగ్ శాతం 70.72గా నమోదైంది. విశాఖపట్నం జిల్లా ప్రాంతాల్లో అత్యధికంగా సుమారు 82.51 శాతం, అల్లూరి సీతారామరాజు జిల్లాలో అత్యల్పంగా సుమారు 62.01 శాతం పోలింగ్ జరిగింది. ఇతర జిల్లాల్లో శ్రీకాకుళం 65.51, అనకాపల్లి 75.58, చిత్తూరు 76.30, కృష్ణా 73.21 శాతంగా నమోదైంది.

-కౌంటింగ్ ఏర్పాట్లు

28 జిల్లాల్లో 365 కౌంటింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. మొత్తం 9,000కు పైగా టేబుళ్లు సిద్ధం చేశారు. 30 వేల నుంచి 40 వేల మంది సిబ్బంది విధుల్లో పాల్గొంటారు. వీరిలో 11 వేలకు పైగా సూపర్‌వైజర్లు ఉన్నారు. కేంద్రాల వద్ద నీసీ కెమెరాలతో నిఘా పెట్టారు, 144 సెక్షన్ అమలులో ఉంటుంది. భారీ భద్రత మధ్య స్ట్రాంగ్ రూమ్‌ల నుంచి బ్యాలెట్ బాక్సులను కౌంటింగ్ కేంద్రాలకు తరలిస్తున్నారు.

-లెక్కింపు ప్రక్రియ, ఫలితాల సమయం

ఉదయం 8 గంటలకు ముందుగా పోస్టల్ బ్యాలెట్లను లెక్కిస్తారు. ఆ తర్వాత అభ్యర్థుల ఏజెంట్ల సమక్షంలో బ్యాలెట్ బాక్సులు తెరుస్తారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఓట్లను వేరు చేసి చేతితో లెక్కిస్తారు కాబట్టి ఎక్కువ సమయం పడుతుంది. తొలి అధికారిక ట్రెండ్స్ సుమారు 4 గంటల తర్వాత, అంటే మధ్యాహ్నం లేదా ఆ తర్వాత వెలువడే అవకాశం ఉంది. ఎంపీటీసీ ఫలితాలు మధ్యాహ్నం 3 గంటల సమయానికి, జడ్పీటీసీ ఫలితాలు సాయంత్రం 7 గంటల సమయానికి వస్తాయని అంచనా. ఒక్కో స్థానం లెక్కింపు పూర్తయ్యే కొద్దీ ఫలితాలు రాత్రి వరకు కొనసాగే అవకాశం ఉంది. జిల్లాలు, మండలాల వారీ ఫలితాలను రాష్ట్ర ఎన్నికల సంఘం వెబ్‌సైట్ ంవష.ఘజూ.స్రశీఙ.అఅ తో పాటు తెలుగు మీడియా ద్వారా తెలుసుకోవచ్చు.

అమెరికాలో ఘోర ప్రమాదం.. పొన్నూరు యువకుడి దుర్మరణం

-మృతుడు ప్రముఖ వైద్యుడు కొమ్మినేని శేషగిరిరావు మనవడు ఆకాశ్
-అట్లాంటా వద్ద కారును భారీ ట్రక్కు ఢీకొట్టడంతో చెలరేగిన మంటలు
-ఇటీవలే ఉద్యోగంలో చేరిన ఆకాశ్ మృతితో కుటుంబంలో తీవ్ర విషాదం
-మృతదేహం తరలింపునకు సాయం అందిస్తున్న తెలుగు సంఘాలు



కదిలించే వార్త, నవంబర్ 06 :

అమెరికాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో గుంటూరు జిల్లా పొన్నూరుకు చెందిన యువకుడు దుర్మరణం పాలయ్యాడు. ఉజ్వల భవిష్యత్తు ఉన్న ఆ యువకుడు అకాల మరణం చెందడంతో అతడి కుటుంబంలో, పొన్నూరులోని బంధువుల ఇంట్లో విషాద ఛాయలు అలుముకున్నాయి. ఈ ఘటనకు సంబంధించిన వివరాలు గురువారం రాత్రి ఆలస్యంగా వెలుగులోకి వచ్చాయి. పొన్నూరు పట్టణంలోని 17వ వార్డు నేతాజీనగర్‌కు చెందిన ప్రముఖ వైద్యుడు, దివంగత కొమ్మినేని శేషగిరిరావు మనవడైన ఆకాశ్ (26) ఈ ప్రమాదంలో మృతి చెందాడు. శేషగిరిరావు పెద్ద కుమారుడు కల్యాణ చక్రవర్తి, పద్మ దంపతులు చాలా ఏళ్ల క్రితమే అమెరికాలో స్థిరపడ్డారు. వారి పెద్ద కుమారుడే ఆకాశ్. ఇటీవలే చదువు పూర్తి చేసుకుని ఓ ప్రముఖ సంస్థలో ఉద్యోగంలో చేరాడు. నవంబరు 1వ తేదీన అట్లాంటా సమీపంలో ఆకాశ్ ప్రయాణిస్తున్న కారును వెనుక నుంచి వచ్చిన ఓ భారీ ట్రక్కు వేగంగా ఢీకొట్టింది. ఈ ప్రమాద తీవ్రతకు కారు పూర్తిగా నుజ్జునుజ్జయి మంటలు చెలరేగినట్లు తెలిసింది. ఈ దుర్ఘటనలో ఆకాశ్ అక్కడికక్కడే మృతి చెందాడు. ప్రమాద ఘటనపై స్థానిక అధికారులు విచారణ చేపట్టి, కారణాలను అన్వేషిస్తున్నారు. ఉద్యోగంలో స్థిరపడి బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకుంటున్న సమయంలో ఆకాశ్ మరణవార్త విని కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరవుతున్నారు. మృతదేహానికి సంబంధించిన అధికారిక ప్రక్రియలు పూర్తి చేసి, తరలించేందుకు అమెరికాలోని తెలుగు సంఘాల ప్రతినిధులు సహాయ సహకారాలు అందిస్తున్నారు.

చీరాల మున్సిపాలిటీపై టీడీపీ జెండా, చైర్‌పర్సన్‌గా హానీ స్పందన విజయం

-చీరాల మున్సిపల్ చైర్‌పర్సన్ పదవి టీడీపీ కైవసం
-6,468 ఓట్ల మెజారిటీతో ఎరిచర్ల హానీ స్పందన ఘన విజయం
-మురసు తుపాను వల్ల నవంబర్ 6కి వాయిదా పడిన కౌంటింగ్
-దాదాపు 22 వార్డుల్లో టీడీపీ గెలుపు
-10 వార్డులు గెలుచుకుని ఉనికి చాటిన కాంగ్రెస్

కదిలించే వార్త, నవంబర్ 06 :

బాపట్ల జిల్లా చీరాల మున్సిపాలిటీ ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించింది. మున్సిపల్ చైర్‌పర్సన్ పదవికి పోటీ చేసిన టీడీపీ అభ్యర్థి ఎరిచర్ల హానీ స్పందన తన ప్రత్యర్థిపై దాదాపు 6,468 ఓట్ల భారీ మెజారిటీతో గెలిచారు. దీంతో ఆమె చీరాల మున్సిపల్ చైర్‌పర్సన్‌గా పీఠాన్ని అధిష్ఠించనున్నారు. రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ ఎన్నికల ఓట్ల లెక్కింపు నవంబర్ 3న జరిగింది. అయితే 'మురసు' తుపాను ప్రభావంతో చీరాలలో మాత్రం కౌంటింగ్‌ను నవంబర్ 6కి వాయిదా వేశారు. శుక్రవారం జరిగిన లెక్కింపులో టీడీపీ మున్సిపల్ పీఠంతో పాటు పట్టణంలోని పలు వార్డుల్లోనూ స్పష్టమైన ఆధిక్యం ప్రదర్శించింది.

-వార్డుల వారీగా ఫలితాల సరళి

మొత్తం 44 వార్డులకు జరిగిన ఓట్ల లెక్కింపు పూర్తయింది. అధికారికంగా అందిన ప్రాథమిక సమాచారం ప్రకారం టీడీపీ మెజారిటీ స్థానాలను దక్కించుకుంది. దాదాపు 22 వార్డుల్లో ఆ పార్టీ అభ్యర్థులు గెలిచినట్లు తెలుస్తోంది. కాంగ్రెస్ పార్టీ ఈ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుంది. చీరాలలో మొత్తం 10 వార్డులను గెలుచుకుని బలమైన ఉనికిని చాటింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ (వైసీపీ) ఆశించిన స్థాయిలో రాణించలేకపోయింది. పలు వార్డుల్లో వెనుకబడి మూడో స్థానానికి పరిమితమైంది. మిగిలిన వార్డులను బీజేపీ, జనసేన, ఇతర పార్టీలు, స్వతంత్ర అభ్యర్థులు గెలుచుకున్నారు.

-కాంగ్రెస్ విజయాలపై చర్చ

మాజీ ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ ప్రభావం ఉన్న ప్రాంతాల్లో కాంగ్రెస్ అభ్యర్థులు గట్టి పోటీ ఇచ్చారు. 1, 21, 25, 33 వార్డులతో పాటు మొత్తం 10 వార్డుల్లో ఆ పార్టీ గెలిచింది. 25వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్రావు.. బీజేపీ, వైసీపీ అభ్యర్థులను వెనక్కి నెట్టి విజయం సాధించారు. చీరాల మున్సిపాలిటీపై పూర్తి స్థాయి తుది ఫలితాల వివరాలు అధికారికంగా వెల్లడికావాల్సి ఉంది.



చీరాల మున్సిపాలిటీలో అనూహ్య ఫలితాలు.. 10 వార్డుల్లో గెలిచిన కాంగ్రెస్

-చీరాల మున్సిపల్ ఎన్నికల్లో ఖాతా తెరిచిన కాంగ్రెస్
-1, 21, 25, 33వ వార్డులతో పాటు మరో 6 కైవసం చేసుకున్న హస్తం పార్టీ
-మాజీ ఎమ్మెల్యే అమంచి కృష్ణమోహన్ ప్రభావమే కారణమంటున్న విశ్లేషకులు
-పురపాలికలో ఆధిక్యంలో కొనసాగుతున్న టీడీపీ
-గెలిచిన అభ్యర్థులకు ఏపీ కాంగ్రెస్ కమిటీ శుభాకాంక్షలు

కదిలించే వార్త, నవంబర్ 06 :

ఆంధ్రప్రదేశ్ పురపాలక ఎన్నికల ఫలితాల్లో బాపట్ల జిల్లా చీరాల మున్సిపాలిటీ ఫలితాలు ప్రత్యేక ఆసక్తిని రేకెత్తిస్తున్నాయి. రాష్ట్రవ్యాప్తంగా అధికార టీడీపీ కూటమి హవా కొనసాగినప్పటికీ, చీరాలలో కాంగ్రెస్ పార్టీ అనూహ్యంగా పుంజుకుని అందరినీ ఆశ్చర్యపరిచింది. శుక్రవారం వెలువడిన ఫలితాల్లో కాంగ్రెస్ ఏకంగా 10 వార్డులను కైవసం చేసుకుని దశాబ్ద కాలం తర్వాత తన ఉనికిని చాటుకుంది. వాస్తవానికి మున్సిపల్ ఎన్నికల కౌంటింగ్ రాష్ట్రవ్యాప్తంగా ఈ నెల 3న జరిగింది. అయితే మురసు తుపాను ప్రభావంతో చీరాలలో కౌంటింగ్ నవంబరు 6కి వాయిదా పడింది. ఈ నేపథ్యంలో, నేటి ఓట్ల లెక్కింపులో ఆశ్చర్యకర ఫలితాలు వెలువడ్డాయి. చీరాలలో కాంగ్రెస్ ఈ స్థాయిలో విజయం సాధించడం వెనుక మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్‌లో చేరిన ఆమంచి కృష్ణమోహన్ ప్రభావం స్పష్టంగా కనిపిస్తోందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. ఆయన మద్దతుతో బరిలోకి దిగిన అభ్యర్థులు గట్టి పోటీ ఇవ్వడమే కాకుండా, విజయకేతనం ఎగురవేశారు. కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు 1, 21, 25, 33వ వార్డులతో పాటు మరో 6 వార్డులలో విజయం సాధించారు. ముఖ్యంగా 25వ వార్డులో కాంగ్రెస్ అభ్యర్థి వెంకట్రావు.. బీజేపీ, వైసీపీ అభ్యర్థులను వెనక్కి నెట్టడం గమనార్హం. రాష్ట్రంలో ఉనికి కోసం పోరాడుతున్న కాంగ్రెస్ పార్టీకి ఈ ఫలితాలు కొత్త ఉత్సాహాన్ని నింపాయి. ఈ విజయంపై ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) హర్షం వ్యక్తం చేసింది. సోషల్ మీడియా వేదికగా విజేతలకు శుభాకాంక్షలు తెలిపింది. "ప్రజలు మీపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ, ప్రజాసేవలో ముందుండి, వార్డుల అభివృద్ధికి కృషి చేయాలి" అని ఆకాంక్షించింది. పూర్తిస్థాయి ఫలితాలు ఇంకా వెలువడాల్సి ఉన్నప్పటికీ, చీరాలలో కాంగ్రెస్ ప్రదర్శన రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.



ఏపీపీఎస్సీ గ్రూప్-1 స్కామ్: రంగంలోకి ఈడీ.. ఏకకాలంలో ఏడు చోట్ల సోదాలు

-ఏపీ, తెలంగాణలో ఏడు ప్రాంతాల్లో ఈడీ సోదాలు
-మాజీ ఐపీఎస్ అధికారి నీతారామాంజనేయులు ఇంట్లో తనిఖీలు
-జరగని మూల్యాంకనానికి రూ.1.14 కోట్లు చెల్లించినట్లు ఆరోపణలు
-సోదాల్లో కీలక పత్రాలు, డిజిటల్ ఆధారాలు స్వాధీనం

కదిలించే వార్త, నవంబర్ 06 :

ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (ఏపీపీఎస్సీ) గ్రూప్-1 మెయిన్ పరీక్షల మూల్యాంకనం స్కామ్‌లో ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) దర్యాప్తును ముమ్మరం చేసింది. ఈ కేసులో భాగంగా ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల్లోని ఏడు ప్రాంతాల్లో ఏకకాలంలో సోదాలు నిర్వహించింది. ఈ తనిఖీల్లో కీలకమైన పత్రాలు, డిజిటల్ పరికరాలు, ఇతర రికార్డులను స్వాధీనం చేసుకున్నట్లు ఈడీ అధికారులు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. మనీ లాండరింగ్ నిరోధక చట్టం (పీఎంఎల్ఏ) కింద ఈడీ హైదరాబాద్ జోనల్ కార్యాలయం బుధవారం ఈ సోదాలు చేపట్టింది. ఏపీపీఎస్సీ మాజీ కార్యదర్శి, రిటైర్డ్ ఐపీఎస్ అధికారి పి. సీతారామాంజనేయులు, మాన్యువల్ మూల్యాంకనం కాంట్రాక్టు పొందిన కామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్, దాని మేనేజింగ్ డైరెక్టర్ పి. మధుసూదన రావు నివాసాల్లో తనిఖీలు జరిగాయి. అలాగే, సమాధాన పత్రాలను భద్రపరిచి మూల్యాంకనం జరిపినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న గుంటూరు జిల్లా చినకాకానిలోని ఆవాస రిసార్ట్ హైలాండ్‌లో కూడా సోదాలు నిర్వహించారు. గతంలో డిజిటల్ మూల్యాంకనం చేసిన ట్రూగ్రేడర్ సర్వీసెస్ ఎండీ అకెళ్ల పేరి శ్రీనివాసరావు, మూల్యాంకన పనుల్లో పాలుపంచుకున్న మహంకాళి రఘురాం ఇళ్లలో కూడా ఈడీ అధికారులు తనిఖీలు చేపట్టారు.



-అసలేం జరిగింది?

2021లో ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఆదేశాల మేరకు గ్రూప్-1 మెయిన్స్ సమాధాన పత్రాల డిజిటల్ మూల్యాంకనాన్ని రద్దు చేసి, మాన్యువల్ మూల్యాంకనం చేపట్టాలని నిర్ణయించారు. ఆ సమయంలో ఏపీపీఎస్సీకి రెగ్యులర్ ఛైర్మన్ లేరు. ఈ నేపథ్యంలో మాన్యువల్ మూల్యాంకనం పనిని కామ్‌సైన్ మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌కు అప్పగించారు. అయితే, అధికారిక ప్రాంగణాల నుంచి సమాధాన పత్రాలను గుంటూరులోని హైలాండ్ రిసార్ట్‌కు తరలించి, డిసెంబర్ 2021 నుంచి ఫిబ్రవరి 2022 వరకు సుమారు 84 రోజుల పాటు అక్కడే ఉంచారు. అసలు మాన్యువల్ మూల్యాంకనం జరగనేలేదని, పాత డిజిటల్ మార్కులనే మాన్యువల్ మార్కులుగా చూపించి మోసం చేశారని ప్రధాన ఆరోపణ. ఈ ప్రక్రియ కోసం ప్రైవేట్ సంస్థకు రూ. 1,14,32,312 చెల్లించారు. జరగని సేవకు ఈ మొత్తం చెల్లించినందున, దీనిని పీఎంఎల్ఏ చట్టం ప్రకారం 'క్రైమ్ ద్వారా వచ్చిన ఆదాయం'గా ఈడీ పరిగణిస్తోంది. ఈ వ్యవహారంపై ఏపీ పోలీసులు నమోదు చేసిన ఎఫ్ఐఆర్ ఆధారంగా ఈడీ దర్యాప్తు ప్రారంభించింది. ఈ కేసులో నిందితుల వాంగ్మూలాలను ఈడీ రికార్డ్ చేసింది. మాజీ కార్యదర్శి సీతారామాంజనేయులు స్టేట్‌మెంట్‌ను కూడా నమోదు చేసినట్లు సమాచారం. సోదాల్లో లభించిన ఆస్తి పత్రాలను కూడా అధికారులు పరిశీలిస్తున్నట్లు వెల్లడించారు. తదుపరి దర్యాప్తు కొనసాగుతోంది.

'మురసు' పైను విలయం: ఏపీలో 8 మంది బలి, రూ.1918 కోట్ల నష్టం

-లక్షలాది హెక్టార్లలో వ్యవసాయ, ఉద్యాన పంటలు ధ్వంసం
-తుపాను నష్టంపై సీఎం చంద్రబాబు సమీక్ష
-సహాయక చర్యలు వేగవంతం చేయాలని ఆదేశం
-నేడు తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్న సీఎం
-యుద్ధప్రాతిపదికన విద్యుత్, రహదారుల పునరుద్ధరణ పనులు

కదిలించే వార్త, నవంబర్ 06 :

ఆంధ్రప్రదేశ్‌ను 'మురసు' తుపాను పెను విపత్తులో ముంచేసింది. మంగళవారం తీరం దాటిన ఈ తుపాను ధాటికి రాష్ట్రవ్యాప్తంగా 8 మంది ప్రాణాలు కోల్పోయారు. ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు రూ.1,918.55 కోట్ల మేర నష్టం వాటిల్లినట్లు అధికారులు అంచనా వేశారు. బాపట్ల జిల్లాలో ఐదుగురు, గుంటూరు జిల్లాలో ఇద్దరు, పల్నాడు జిల్లాలో ఒకరు మరణించినట్లు అధికారికంగా ధ్రువీకరించారు. తుపాను కారణంగా రాష్ట్రంలో వ్యవసాయ రంగం తీవ్రంగా దెబ్బతిన్నది. సుమారు 1,86,063 మంది రైతులకు సంబంధించి 1,43,122 హెక్టార్లలో పంటలకు నష్టం వాటిల్లింది. అలాగే 12,586 మంది రైతులకు చెందిన 6,749 హెక్టార్లలో ఉద్యాన పంటలు ధ్వంసమయ్యాయి. వీటితో పాటు 983 ఇళ్లు, 346 వడవలు, 220 చేవల వలలు కూడా దెబ్బతిన్నట్లు అధికారులు నివేదికలో పేర్కొన్నారు.

-సహాయక చర్యలపై చంద్రబాబు సమీక్ష

గురువారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 'మురసు' తుఫాను అనంతర పరిస్థితిపై ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. వ్యవసాయం, విద్యుత్, పురపాలక, పంచాయతీరాజ్ శాఖల్లో జరిగిన నష్టం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరద నీరు తగ్గిన తర్వాత పంట నష్టాన్ని కచ్చితంగా అంచనా వేయడానికి 48 నుంచి 72 గంటల సమయం పడుతుందని అధికారులు సీఎంకు వివరించారు. వరుస తుపానులతో రైతులు, ప్రజలు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చూడాలని, విద్యుత్ పునరుద్ధరణ, రహదారుల మరమ్మతులు, తాగునీటి సరఫరాకు ప్రథమ ప్రాధాన్యం ఇవ్వాలని చంద్రబాబు ఆదేశించారు. క్షేత్రస్థాయిలో పరిస్థితిని అంచనా వేసేందుకు శుక్రవారం తాను స్వయంగా తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించనున్నట్లు ప్రకటించారు.



-యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ పనులు

తుపాను ప్రభావిత ప్రాంతాల్లో విద్యుత్ పునరుద్ధరణ పనులు వేగంగా జరుగుతున్నాయని అధికారులు సీఎంకు తెలిపారు. ఏపీసీపీడీసీఎల్ పరిధిలో దెబ్బతిన్న 1,103 ఫీడర్లకు గాను 871 ఫీడర్లను పునరుద్ధరించగా, 3,946 విద్యుత్ స్తంభాలకు గాను 1,493 స్తంభాలను సరిచేశారు. ఆర్ అండ్ బీ శాఖ పరిధిలో 760 కిలోమీటర్ల మేర రాష్ట్ర రహదారులు, ప్రధాన జిల్లా రహదారులు దెబ్బతిన్నాయి. చెట్లు కూలిన 206 ప్రదేశాలలో వాటిని తొలగించారు. పంచాయతీరాజ్ శాఖ పరిధిలో 74 గ్రామీణ రహదారులు దెబ్బతినగా, వాటి మరమ్మతులకు రూ. 92.08 కోట్లు అవసరమని అంచనా వేశారు. రాష్ట్రవ్యాప్తంగా 31,428 టెలికాం టవర్లలో 30,518 టవర్లు పనిచేయడం ప్రారంభించాయని, 97.1 శాతం సేవలు పునరుద్ధరించబడ్డాయని అధికారులు తెలిపారు. సహాయక చర్యల్లో 11 ఎన్‌డీఆర్ఎఫ్, 13 ఎస్డీఆర్ఎఫ్ బృందాలు, 390 మంది అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. తక్షణ సాయం కింద ప్రభుత్వం జిల్లాలకు రూ. 37 కోట్లు విడుదల చేసింది. వీలైనంత త్వరగా ప్రభావిత ప్రాంతాల్లో సాధారణ పరిస్థితులు నెలకొల్పేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. ప్రకాశం బ్యారేజీ వద్ద 43,500 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో, అవుట్‌ఫ్లో కొనసాగుతుండగా, తమ్మిలేరుకు వరద ప్రవాహం తగ్గుముఖం పట్టింది.

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్‌కు పటిష్ట పోలీసు బందోబస్తు

-కౌంటింగ్ కేంద్రాలు, పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రత
-- 144 సెక్షన్ అమలులి
-కౌంటింగ్ కేంద్రాల వద్ద సీసీ కెమెరాలు, మొబైల్ పార్టీలతో నిరంతర నిఘాలి
-కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, పారదర్శకంగా జరిగేలా జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, IPS ఆదేశాలులి

అనంతపురం, క్రైమ్, కదిలించే వార్త, నవంబర్ 06 :

స్థానిక సంస్థల ఎన్నికలు–2026లో భాగంగా జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల ఓట్ల లెక్కింపు ప్రక్రియకు జిల్లాలో పోలీసు శాఖ పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేవట్టింది. జిల్లాలోని అనంతపురం, గుంతకల్లు, కళ్యాణదుర్గం పోలీస్ సబ్ డివిజన్ల పరిధిలో ఏర్పాటు చేసిన కౌంటింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంత వాతావరణంలో జరిగేలా జిల్లా ఎస్పీ శ్రీ పి. జగదీష్, ఐపీఎస్ పోలీసు అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.

-3 సబ్ డివిజన్లలోని కౌంటింగ్ కేంద్రాల వద్ద పటిష్ట భద్రతలి

అనంతపురం, కళ్యాణదుర్గం, గుంతకల్లు సబ్ డివిజన్ల పరిధిలోని కౌంటింగ్ కేంద్రాలు, వాటి పరిసర ప్రాంతాల్లో మూడంచెల భద్రతా వ్యవస్థను ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల వద్దకు అనుమతి ఉన్న ఎన్నికల సిబ్బంది, ఏజెంట్లు మాత్రమే ప్రవేశించేలా కట్టుదిట్టమైన తనిఖీలు చేపడుతున్నారు.

-కౌంటింగ్ కేంద్రాల వద్ద 144 సెక్షన్ అమలులి

కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 144 సెక్షన్ అమలు చేస్తూ ప్రజలు గుంపులుగా చేరకుండా చర్యలు చేపట్టారు. కౌంటింగ్ కేంద్రాల సమీపంలో ఎలాంటి విజయోత్సవ ర్యాలీలు, గుంపులు, నినాదాలు లేదా ఇతర కార్యక్రమాలకు అనుమతి ఉండదు. ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటారు.

-సీసీ కెమెరాలతో నిరంతర నిఘాలి

కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా పరిస్థితులను నిరంతరం పర్యవేక్షించేలా సీసీ కెమెరాల ద్వారా నిఘా ఏర్పాటు చేశారు. కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో పోలీసు బృందాలు నిరంతరం పర్యటిస్తూ ఎలాంటి అనుమానాస్పద కదలికలు చోటుచేసుకోకుండా పర్యవేక్షిస్తాయి.

-మొబైల్ పార్టీలు, రూట్ మొబైల్స్‌తో విస్తృత భద్రతలి

కౌంటింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో రూట్ మొబైల్స్, మొబైల్ పార్టీలను అందుబాటులో ఉంచారు. అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించేలా ప్రత్యేక పోలీసు బృందాలను సిద్ధంగా ఉంచారు. కౌంటింగ్ కేంద్రాలకు వెళ్లే ప్రధాన మార్గాలు, సున్నితమైన ప్రాంతాలు, పట్టణ పరిసరాల్లో కూడా నిరంతర గస్తీ నిర్వహించనున్నారు.

కౌంటింగ్ కేంద్రాల వద్ద ప్రత్యేక తనిఖీలు కౌంటింగ్ కేంద్రాలకు వచ్చే ప్రతి ఒక్కరి గుర్తింపు కార్డులను పరిశీలించిన అనంతరం మాత్రమే అనుమతిస్తారు. అనుమతి లేని వ్యక్తులు కౌంటింగ్ కేంద్రాల ప్రాంగణంలోకి ప్రవేశించకుండా కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు. నిషేధిత వస్తువులు కేంద్రాల్లోకి తీసుకురాకుండా భద్రతా సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తారు.

-అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా పోలీసుల అప్రమత్తత

ఎన్నికల ఫలితాల నేపథ్యంలో గెలుపొందిన, ఓడిన అభ్యర్థులు, వారి అనుచరులు సంయమనం పాటించాలని జిల్లా ఎస్పీ సూచించారు. ఫలితాల అనంతరం ఎలాంటి గొడవలు, దాడులు, ర్యాలీలు, బల ప్రదర్శనలు నిర్వహించకుండా పోలీసులకు సహకరించాలని కోరారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే ప్రయత్నం చేసినా, చట్టాన్ని చేతుల్లోకి తీసుకున్నా ఉపేక్షించేది లేదని హెచ్చరించారు.

-పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి నిరంతర పర్యవేక్షణలి



జిల్లా పోలీస్ కమాండ్ కంట్రోల్ నుంచి కౌంటింగ్ కేంద్రాల వద్ద భద్రతా ఏర్పాట్లను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు చేవట్టారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద ఏదైనా సమస్య తలెత్తితే సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే సమాచారం చేరేలా సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేశారు.

-ప్రజలు, రాజకీయ పార్టీలు పోలీసులకు సహకరించాలిలి

జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల కౌంటింగ్ ప్రక్రియ ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావులేకుండా నిర్వహించేందుకు రాజకీయ పార్టీలు, అభ్యర్థులు, ఎన్నికల ఏజెంట్లు, ప్రజలు పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ కోరారు. కౌంటింగ్ కేంద్రాల వద్ద విధులు నిర్వహించే పోలీసు అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని, చిన్నపాటి ఘటనలను సైతం వెంటనే గుర్తించి పరిస్థితులను అదుపులోకి తీసుకోవాలని ఎస్పీ ఆదేశించారు.

26వ సారి అయ్యప్ప దీక్షను స్వీకరించిన
అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే శ్రీ దగ్గుపాటి ప్రసాద్









అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :


నిత్యం రాజకీయాలు, ప్రజాసేవలో బిజీ బిజీగా ఉండే అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మరోసారి ఆధ్యాత్మిక బాటలో అయ్యప్ప దీక్షను స్వీకరించారు. హైదరాబాద్‌లో మాన్యశ్రీ అరుణ్ గురుస్వామి పవిత్ర హస్తాల మీదుగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అయ్యప్ప మాలధారణ చేపట్టారు. ఇప్పటికే విజయవంతంగా 25 సార్లు అయ్యప్ప మాల ధరించి శబరిమల క్షేత్రాన్ని దర్శించుకున్న ఎమ్మెల్యే, ఇది 26వ సారి అత్యంత నిష్ఠతో ఈ పవిత్ర దీక్షను చేపట్టారు. రాబోయే 41 రోజుల పాటు కఠిన నియమాలను పాటిస్తూ, ఆ మణికంఠుని సేవలో ఉండనున్నారు. మన అనంతపురం అర్బన్ నియోజకవర్గ ప్రజలందరిపై ఆ హరిహరసుతుని ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని, ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, సుఖసంతోషాలు వర్ధిల్లాలని కోరుకుంటూ నియమ నిష్ఠలతో ఈ దీక్షను ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ప్రారంభించారు.

సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో అయ్యప్ప పాదయాత్ర
మాలదారులకు భిక్షా కార్యక్రమం











అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :

తెలంగాణ రాష్ట్రం హైదరాబాదు, పరిసర ప్రాంతాల నుంచి గత 17 సంవత్సరాలుగా వేణుగోపాలస్వామి పాదయాత్ర బృందం గత నెల అక్టోబర్ 25వ తేదీ హైదరాబాదులో ప్రారంభమై 13 పాదయాత్ర చేస్తూఈరోజు అనంతపురంకి తపోవనం చిన్మయ జగదీశ్వర ఆలయం కు చేరుకున్నారు వారందరిని సాయి ట్రస్టు సాధనంగా ఆహ్వానించి వారికి వివిధ రకాల పిండిమంటలతో భిక్షా కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని, గత పది సంవత్సరాలుగా హైవే మీద పాదయాత్ర చేస్తున్న అయ్యప్ప స్వామి బృందాలకు సాయి ట్రస్ట్ తరఫున భిక్ష కార్యక్రమం తపోవనం లోని చిన్మయ జగదీశ్వర్ ఆలయం కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నామని సాయి ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ విజయ సాయికుమార్ తెలిపారు దాదాపు 350 మంది అయ్యప్ప మాల దారం చేస్తూ 38 రోజులపాటు నడుచుకుంటూ నవంబర్ 29వ తేదీకి శబరిమలైకి చేరుకుంటామని హైదరాబాద్ కు చెందిన పవన్ నాయుడు గురుస్వామి మంజునాథ్ మహేష్ స్వాములు తెలిపారు భిక్షానంతరం పాదయాత్ర కొనసాగింది ఈ కార్యక్రమానికి శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి బిఎస్ఎన్ఎల్ అధికారి విశ్రాంత అధికారి బాల రంగయ్య ఎస్బిఐ ఇశ్రాంత అధికారి రామ గోపాల్ స్వామి ఆర్థిక సాయం అందించారు సిండికేట్ నగర్ కు చెందిన మహబూబ్బాషా ,అలీ ,అనే ముస్లిం యువకులు వీరందరికీ ఉచితంగా ఓలిగలు అందించారు ఇదే నిజమైన మతసామరస్యం. ఈ కార్యక్రమంలో మంజు శ్రీనివాసులు మహేష గౌస్ సాయి ట్రస్ట్ రాఘవేంద్ర దాదు తదితరులు పాల్గొన్నారు.

అనంతపురం అభివృద్ధే లక్ష్యంగా పనిచేయండి







-ప్రజల నమ్మకాన్ని మరింతగా నిలబెట్టుకోండి
-డివిజన్ స్థాయిలో పార్టీ మరింత బలోపేతం కావాలి
-అవినీతి వ్యవహారాలు, వివాదాలకు దూరంగా ఉండండి
-పదవులంటే అలంకారం కాదు.. సేవ చేసే అవకాశం
-వైసీపీ జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సూచన

అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06:

అనంతపురం నగర అభివృద్ధే లక్ష్యంగా ముందుకు సాగాలని వైసీపీ జిల్లా అధ్యక్షులు, అనంతపురం నియోజకవర్గ సమన్వయకర్త అనంత వెంకటరామిరెడ్డి సూచించారు. శుక్రవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో కార్పొరేషన్ మేయర్‌గా ఎన్నికైన రమేష్‌గౌడ్‌తో పాటు కార్పొరేటర్లుగా గెలిచిన, ఓడిపోయిన అభ్యర్థులు, స్థానిక నేతలతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ముందుగా దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా అనంత మాట్లాడుతూ నగర పాలక సంస్థ ఎన్నికల్లో వైసీపీ విజయం సాధించడం వెనుక ప్రతి ఒక్కరి కష్టం ఉందన్నారు. అధికార పార్టీ నేతలు దాడులు, దౌర్జన్యాలు చేసినా భయపడలేదన్నారు. ప్రజలు ఎంతో నమ్మకంతో గెలిపించారని, ఆ నమ్మకాన్ని నిలబెట్టుకోవాలన్నారు. డివిజన్ స్థాయిలో పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని సూచించారు. కొన్ని డివిజన్లలో కార్పొరేటర్ అభ్యర్థులు స్వల్ప ఓట్ల తేడాతో ఓడిపోయారని తెలిపారు. ఓటమికి ఎవరూ చింతించాల్సిన అవసరం లేదని, మనమంతా బలంగా నిలబడడం వల్లే మేయర్ స్థానాన్ని గెలుచుకోగలిగామని తెలిపారు. కార్పొరేషన్ ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీలను నిలబెట్టుకునే దిశగా అడుగులు వేయాలని సూచించారు. ప్రజాప్రతినిధులుగా ఎన్నికైన వారంతా ప్రజలకు మరింత చేరువ కావాలని అన్నారు. అవినీతికి తావులేకుండా అనంతపురం నగరాన్ని ప్రశాంతంగా ఉంచడమే మన ముందున్న ప్రధమ కర్తవ్యమన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నగరంలో దాడులు, దౌర్జన్యాలు, భూకబ్జాలు ఎక్కువయ్యాయన్నారు. ప్రజలు అన్నింటినీ గమనించే వైసీపీకి పట్టం కట్టిన విషయాన్ని గుర్తుంచుకోవాలన్నారు. అందరూ సమన్వయంతో పనిచేసి అనంతపురం కార్పొరేషన్‌ను ఆదర్శవంతంగా తీర్చిదిద్దాలని సూచించారు. ప్రజలకు సేవ చేసే అవకాశం అందరికీ రాదని, వచ్చిన అవకాశాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలన్నారు. మేయర్, కార్పొరేటర్ పదవులు అంటే అధికారం చలాయించడానికి కాదని, ప్రజలకు సేవ చేసే అవకాశాలు అని తెలియజేశారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నా ప్రజల కోసమే ఆలోచిస్తుందని తెలిపారు. ఈ ఎన్నికల్లో ఓడిపోయిన అభ్యర్థులు కూడా ప్రజలకు అందుబాటులో ఉండి వీలైంత వరకు డివిజన్ స్థాయిలో సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు. మేయర్‌గా గెలిచిన రమేష్ గౌడ్ మాట్లాడుతూ అందరూ కలిసికట్టుగా పని చేసి అనంతపురం నగరాన్ని సుందరమైన, స్వచ్ఛమైన నగరంగా తీర్చిదిద్దుదామన్నారు. అవినీతి రహిత పాలన అందించడమే లక్ష్యంగా ముందుకు సాగుదామని తెలిపారు. తనను మేయర్‌గా గెలిపించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలియజేశారు.

ఘనంగా జరిగిన నెల్లూరు బంగారమ్మ
అమ్మవారీఒడి బియ్యం కార్యక్రమం

-సాయి ట్రస్ట్ ఆధ్వర్యంలో 54 శుక్రవారాలు జరగతున్న ఒడిబియ్యం కార్యక్రమం నెల్లూరు బంగారమ్మ దేవాలయంలో ఘనంగా జరిగింది.







అనంతపురం, కదిలించే వార్త, నవంబర్ 06 :

పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొని లలితా సహస్రనామ పారాయణం నిమ్మకాయ , దీపాలతో పూజ ఖడ్గమాల , మణిదీప వర్ణన, కనకదార శోత్రంమొదలగు పూజలు నిర్వహించారు. అనంతరం ఆశ్వీయుజ మాసం చివరి శుక్రవారం పురస్కరించుకొని శ్రీ నెల్లూరు బంగారమ్మ అమ్మవారికి మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని ఓడి బియ్యం పెట్టేనారు. 54 వారాలకు ఆర్థిక సహాయాన్ని శ్రీమతి రుక్మిణి సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ మాతృమూర్తి ఆర్థిక సాయం అందిస్తున్నారు .ఆలయ నిర్వాకులు, కార్యక్రమాన్ని అర్చకులు ప్రకాష్ స్వామిశాస్తోతంగా నిర్వహించినారనీ సాయి ట్రస్ట్ అధ్యక్షుడు విజయ సాయికుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవకర్త రుక్మిణి, , శ్వేత , ప్రసన్న , లక్ష్మి,సాయి ట్రస్ట్ బృందం రాఘవేంద్ర, అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

Printed, Published, Owend by Neeruganti Shashikala& Printed at Sreenivasa Offset Printers D.No 12-73-A, Sai Nagar, Anantapur (DE)APTEL/RNI NO/2021/81405 &
Published at D. NO. 12-73-A, Sal Nagar. Anantapur. ANANTAPUR (DE).(A.P) Editior Neeruganti Shashikala Cell: 6303427710